25 శాతం మేర పెరిగిన రెవెన్యూ రాబడులు 2

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

హైదరాబాద్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుతాం 2

సూర్యాపేట | శనివారం | 03-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 160 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ప్రభుత్వం

- నోటిఫికేషన్లు..పరీక్షలు.. తేదీల వివరాలు ప్రకటన
- అసెంబ్లీలో ప్రకటించిన డిప్యూటి సిఎం భట్టి
- గతంలో అస్తవ్యస్త విధానాలతో నిరుద్యోగులకు నిరాశ
- ఇచ్చిన హామీ మేరకు ముందుకు వెళుతున్నామని వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్2(( నిజం చెపుతాం న్యూస్ )

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెల, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలనే వివరాలతో పాటు నియామకాలు నిర్వహించే ఏజెన్సీ, ఉద్యోగానికి కావాల్సిన అర్హతల గురించి అందులో పొందుపర్చారు. ఈ మేరకు జాబ్ క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్-1 పరీక్షలు అక్టోబరులో, గ్రూప్-2ను డిసెంబరులో, గ్రూప్-3 నవంబరులో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దం పాటు

అధికారంలో ఉన్నా, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయడంలో భాగంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దు అయిందని, ఉద్యోగాల భర్తీ పక్రియ గందరగోళంగా మార్చారని ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ ఐఏఎస్ లతో రెండు కమిటీలు ఏర్పాటు చేసి, వారి సూచనల్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి, 60 కొత్త పోస్టులతో మొత్తం 563 పోస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు 3 లక్షల మంది హాజరుకాగా, పరీక్ష సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటించామన్నారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఒక లక్షా 45 వేల 368 మంది హాస్టల్ వేల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలకు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఎగ్జామ్ కు 1 లక్షా 6 వేల 2 వందల 60



మంది హాజరుకాగా, విజయవంతంగా నిర్వహించాం. 32 వేల 4 వందల 10 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేశాం. అదనంగా 13,500 ఉద్యోగ ఖాళీల భర్తీకి అనుమతులు ఇచ్చాం. 11 వేల 62 ఖాళీలతో టీచర్ రిక్రూట్ మెంట్ కోసం డీఎస్సీ ఎగ్జామ్ ప్రకటించాం. జులై 18న ప్రారంభమై ఆగస్టు 5న ముగియనున్నాయి. 465 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఖాళీల భర్తీకి, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ లో 45 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశాం. పరీక్షల ప్రిపరేషన్ కు తగినంత సమయం లేదని అభ్యర్థులు కోరడంతో ఆగస్టు నుంచి డిసెంబర్ కు గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా వేశాం. పరీక్షా తేదీలు ఒకటే కాకుండా, పరీక్షల మధ్య ప్రిపరేషన్ కు సమయం ఉండేలా అన్ని నియామక బోర్డులు ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నాయని భట్టి విక్రమార్క ప్రకటించారు.

➤ మిగతా 2వ పేజిలో..

## టీచర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు

**ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయులతో భేటీలో సిఎం రేవంత్**

హైదరాబాద్,ఆగస్ట్2( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని ఉద్ఘాటించారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఉపాధ్యాయులే తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌లు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 25వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 30 వేల మందిని బదిలీ చేశాం. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు మీ ఖాతాలో పడేలా చూసే బాధ్యత మాది. ఈ సమ్మేళనంలో రాజకీయం, స్వప్రయోజనం లేదు. తెలంగాణ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవం అని తల్లిదండ్రులు భావించాలి. అందుకు అందరం కలిసి కృషి చేయాలి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమిస్తాం. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తాం.. ఆ బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుంది.

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

- తల్లుల కోసం ప్రయోగాత్మకంగా బేబీ బెర్తులు
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్2( ( నిజం చెపుతాం న్యూస్ )

ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంత ప్రయాణం అందించేందుకు రైల్వేశాఖ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తల్లుల ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మార్చేందుకు పిల్లల కోసం బేబీ బెర్తులను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో వెల్లడించారు. ట్రైన్ కోచ్‌లలో బేబీబెర్త్‌లను అమర్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా..? అని భాజపా ఎంపీ సమర్ సింగ్ సోలంకీ ప్రశ్నించారు. దానికి మంత్రి స్పందిస్తూ.. 'లఖ్‌నవూ మెయిల్‌లో రెండు బేబీ బెర్త్‌లను ప్రయోగాత్మకంగా తీసుకువచ్చాం. లఖ్‌నవూ మెయిల్‌లోని ఒక కోచ్‌లో రెండు దిగువ బెర్త్‌లకు వాటిని అమర్చాం. దీనిపై వచ్చిన ఫీడ్‌బ్యాక్‌లో ప్రశంసలు అందాయి.

➤ మిగతా 2వ పేజిలో..

## లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో చిన్నారిపై లైంగిక దాడి

- 9వ తరగతి విద్యార్థి వికృత చేష్టలు
- స్కూలు ముందు చిన్నారి బంధువుల ఆందోళన

హైదరాబాద్,ఆగస్ట్2 ( నిజం చెపుతాం న్యూస్ )

హైదరాబాద్ నగరంలో దారుణం జరిగింది. ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఓ బాలికపై లైంగిక దాడి చేశాడు ఓ బాలుడు. క్లాస్ రూంలోనే ఈ దాడి జరిగినట్లు ఆ చిన్నారి చెబుతోంది. ఈ విషయం శుక్రవారం వెలుగులోకి రావటం సంచలనంగా మారింది. విషయం తెలిసిన చిన్నారి పేరంట్స్ స్కూల్ ఎదుట ఆందోళనకు దిగారు. స్కూల్ లో ఇంత జరుగుతుంటే టీచర్లు ఏం చేస్తున్నారంటూ చిన్నారి పేరంట్స్, బంధువులు నిలదీస్తున్నారు. లైంగిక దాడి చేసిన బాలుడి వివరాలను స్కూల్ యాజమాన్యం రహస్యంగా ఎందుకు ఉంచుతుందని ప్రశ్నిస్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు లిటిల్ ఫ్లవర్ స్కూల్ కు చేరుకుని విచారణ చేస్తున్నారు. టీచర్లతో మాట్లాడారు. బాలుడి వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. సున్నితమైన అంశం కావటంతో.. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్కూల్ గేట్లను మూసివేశారు. చిన్నారిపై 9వ తరగతి విద్యార్థి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఉప్పల్ ప్రముఖ స్కూల్ లో కలకలం రేపింది. రెండో తరగతి చిన్నారిపై 9 తరగతి విద్యార్థి అసభ్యంగా ప్రవర్తించాడు. చిన్నారితో వికృతి చేష్టలకు పాల్పడ్డాడు. దీంతో చిన్నారి తమ తల్లిదండ్రులతో విషయం చెప్పడంతో చిన్నారి తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని ఆందోళన చేపట్టారు. స్కూల్ యాజమాన్యం స్పందించాలని ధర్నా చేశారు. దీంతో స్కూల్ మేనేజ్మెంట్ స్పందించి 9వ తరగతి విద్యార్థికి టీసీ ఇచ్చి పంపించారు. స్కూల్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.



## మార్పు పేరుతో... ప్రజలను ఏమార్చలేరు

- జాబ్ క్యాలెండర్ పేరుతో మరోమారు మోసం
- ఉద్యోగాలు ప్రకటించకుండానే నిరుద్యోగుకలు మోసం
- ప్రజలు తిరగబడే రోజు తప్పకుండా వస్తుంది
- గన్‌పార్క్ వద్ద నిరసనలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్2 నిజం చెపుతాం న్యూస్ )

మార్పు మార్పు అంటూ తెలంగాణ ప్రజలను ఎక్కువ రోజులు ఏమార్చలేరని కాంగ్రెస్ ప్రభుత్వా న్ని ఉద్దేశించి

➤ మిగతా 2వ పేజిలో..

## పథకాలతో అత్యుత్తమ ఫలితాలు రావాలి

- మహిళా శిశు సంక్షేమ పథకాలపై సమీక్ష
- మరింత పకడ్బందీగా అమలుకు సిఎం బాబు ఆదేశం

అమరావతి,ఆగస్ట్2 నిజం చెపుతాం న్యూస్ )

పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్ష చేశారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశు మరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్ష చేశారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో



మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని?అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలుపెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయిని, మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దఅష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీల అప్ గ్రెడేషన్లో కూడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని, 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు సమీక్షలో వివరించారు. కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని?వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు.

## దానం వ్యాఖ్యలతో ఉద్రిక్తత

- నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్

హైదరాబాద్,ఆగస్ట్2నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ అసెంబ్లీలో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలపై సభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. చర్చను ప్రారంభించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. భారాస సభ్యులనుద్దేశించి పరుష పదజాలం ఉపయోగించారని ఆ పార్టీ సభ్యులు నిరసనకు దిగారు. దానం వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన భారాస సభ్యులు పోడియంవైపు దూసుకొచ్చారు. ప్రతిగా దానం కూడా పోడియంవైపు రావడంతో కాంగ్రెస్ సభ్యులు ఆయన్ను వెనక్కి తీసుకెళ్లారు. దానం నాగేందర్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే కేటీఆర్ భారాస సభ్యులతో కలిసి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యల్లో అన్ పార్లమెంటరీ వ్యాఖ్యలు ఉంటే రికార్డుల నుంచి తొలగిస్తామని స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

➢

మొదటి పేజి తరువాయి

అయితే సామాన్లు పెట్టుకునే స్థలం తగ్గిపోవడం, సీట్ల మధ్య దూరం తగ్గడం వంటి సమస్యలు మా దృష్టి వచ్చాయి. ప్యాసింజర్ కోచ్‌లలో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి. అది నిరంతర పక్రియ' అని మంత్రి వెల్లడించారు. బేబీ బెర్తులు.. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన చిన్నపాటి పడకలు. లోయర్ బెర్త్‌కు అటాచ్ అయి ఉంటాయి. ప్రయాణ సమయంలో తల్లులు ఈ బెర్త్‌పై తమ చిన్నారులను పడుకోబెట్టుకోవచ్చు. సాధారణంగా అయితే.. ఒకే బెర్త్‌పై తల్లీబిడ్డా సర్దుబాటు కావాల్సి ఉంటుంది. దీంతో స్థలం సరిపడక.. ఇబ్బందులు తప్పేవి కావు. ఇప్పుడు బేబీ బెర్త్ సాయంతో పిల్లల్ని తమ పక్కనే సురక్షితంగా పడుకోబెట్టొచ్చు. అవసరం లేనప్పుడు దీన్ని లోయర్ బెర్త్ కిందికి మడతపెట్టొచ్చు. శిశువును సురక్షితంగా ఉంచడానికి పట్టీలూ ఉన్నాయని గతంలో అధికారులు వెల్లడించారు.

## మార్పు పేరుతో...ప్రజలను ఏమార్చలేరు

➢ మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పకుండా ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దమ్ముంటే అశోక్‌నగర్‌కు వచ్చి.. నువ్వు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ కరెక్ట్ అని చెప్పమని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ఈ 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇచ్చిందని అక్కడ ఉన్న నిరుద్యోగులతో చెప్పించాలన్నారు. అలా చేస్తే మేమందరం రాజీనామా చేస్తామని సవాలు విసిరారు. రెండు లక్షల ఉద్యోగాలు బోగస్ అని కేటీఆర్ అన్నారు. ఈ విషయం మీకు కూడా తెలుసని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. మీరిచ్చిన జాబ్ క్యాలెండర్ బోగస్ అని తెలుసు.. అయినా కూడా పిల్లల్లో ఉద్వేగాల్ని రెచ్చగొట్టేవిధంగా లేని ఒక వాతావరణం నిర్మాణం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మీ క్యాలెండర్ బోగస్.. అందులో ఉద్యోగాలే లేవు. అందులో తారీఖులు తప్ప ఏమీ లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్‌పై చర్చ పెట్టమంటే రాష్ట్ర ప్రభుత్వం పారిపోయిందని ఎద్దేవా చేశారు. సిగ్గులేకుండా మళ్లీ మా ఎమ్మెల్యేలను సాటి

ఎమ్మెల్యేతో ఒక బజారు భాషలో తిట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి, శాసనభకు చీకటి రోజు అని ఆయన వ్యాఖ్యానించారు. దుర్మార్గమైన పద్ధతిలో నిన్న, మొన్న మా అక్కల్ని అవమానించారని.. ఇవాళ ఒక సభ్యుడు అమ్మ, అక్క అని తిడుతుంటే శాడిస్టు మాదిరిగా ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతూ అందర్నీ ఉసిగొల్పుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒక శాడిస్టు ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తున్నారని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తప్పకుండా తెలంగాణ యువత తప్పకుండా రేవంత్ రెడ్డికి తగు రీతిలో సమాధానం చెబుతుందని హెచ్చరించారు.. ఎక్కువ రోజులు డ్రామా నడవదని స్పష్టం చేశారు. ఈ ఐదారు రోజుల శాసన సభ సమావేశాల్లో ప్రభుత్వం తేలిపోయిందని కేటీఆర్ అన్నారు. గవర్నమెంట్‌లో విషయం లేదు.. కేవలం ఊదరగొట్టే ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఏమీ లేవని తేలిపోయిందని కాబట్టే ఈ బజారు భాషతో మమ్మల్ని రెచ్చగొడు తున్నారని తెలిపారు. మంచిగా మాట్లాడుతుంటే కావాలనే ఉసిగొల్పి ప్రజల దృష్టి మరల్చే ఒక చీప్ ట్రిక్స్‌కు చేస్తున్నారని మండిపడ్డారు. ఈయన చీఫ్ మినిస్టర్ కాదు.. చీప్ మినిస్టర్ అని ఎద్దేవా చేశారు. ఒక శాడిస్టు ముఖ్యమంత్రిగా పైశాచిక ఆనందం పొందుతూ.. ఆడబిడ్డలను అవమానిస్తూ.. ఎమ్మెల్యేలను బూతులు తిట్టిస్తూ ఇష్టమొచ్చినట్టు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని అన్నారు. అందుకే అసెంబ్లీలో నిరసన చెప్పి బయల్దేరి గన్‌పార్క్ వద్దకు వచ్చి.. మా శాసన సభ్యులు, మండలి సభ్యులు అందరం వచ్చి మా నిరసన చెబుతున్నామని పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మీద కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెబుతుందని కేటీఆర్ మండిపడ్డారు. ఆ విషయంలో కూడా తప్పకుండా ప్రభుత్వాన్ని తూర్పార పడుదామని అనుకున్నామని చెప్పారు. కానీ బజారు భాషలో మాట్లాడేసరికి మా అక్క కోవ లక్ష్మి దుఃఖం ఆపుకోలేక.. తమను బయటకు తీసుకొచ్చారని తెలిపారు. ఈ శాసనసభలో తెలంగాణ ప్రజలకు న్యాయం చేసే ముచ్చట్లు లేవని.. కేవలం కాంగ్రెస్ పార్టీ డ్రామాలు, కాంగ్రెస్ పార్టీ నాటకాలు తప్ప ఏమీ లేవని మండిపడ్డారు. అప్పులు, అప్పులు అని ఇన్ని రోజులు తప్పుడు కూతలు కూశారని చెప్పారు. అప్పులు లేవు.. ఈ రాష్ట్రం రెవెన్యూ సర్‌ప్లస్ స్టేట్ అని మేం ఎస్టాబ్లిష్ చేస్తే ఇవాళ నోరు మూసుకున్నారని తెలిపారు. అనేక విషయాలను డైవర్ట్ చేయడానికే మా అక్కల మీద నోరుపారేసుకుని.. కావాలని ప్రజల దృష్టి మరల్చే ఓ చిల్లర ప్రయత్నం చేస్తున్నాడు.. ఈ చిల్లర ముఖ్యమంత్రి అని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని గ్రహించాలని తెలంగాణ ప్రజలను విజ్ఞప్తి చేశారు. జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీలో చర్చించాలని అడిగితే రెండు నిమిషాలు కూడా టైమ్ ఇవ్వలేదన్నారు. నాలుగు పేపర్ల మీద ఇష్టం వచ్చింది రాసుకొచ్చి జాబ్ క్యాలెండర్ అంటున్నారని విమర్శించారు. తెలంగాణ శాసనసభ దుశ్శాసనసభగా మారిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ గెలిచింది. అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ ఇస్తామని ప్రకటనలు చేశారు.

## 25 శాతం మేర పెరిగిన రెవెన్యూ రాబడులు

రాష్ట్ర స్థితిగతులపై కాగ్ నివేదిక విడుదల

హైదరాబాద్,ఆగస్ట్2 నిజం చెపుతాం న్యూస్ )

: తెలంగాణ శాసనసభలో 2023 మార్చితో ముగిసిన ఏడాదికి రాష్ట్ర స్థితిగతులపై కాగ్ నివేదిక విడుదల చేసింది. రాష్ట్ర జీఎస్‌డీపీ 2021-22తో పోలిస్తే 2022-23లో 16 శాతం పెరిగిందని అందులో పేర్కొంది. రెవెన్యూ రాబడులు గణనీయంగా 25 శాతం మేర పెరిగాయి. రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం తగ్గింది. సొంత పన్నుల రాబడి గణనీయంగా 17 శాతం పెరిగింది. సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగింది. 2023 మార్చి నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగింది. రూ.2,749 కోట్ల మేర ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారు. 2022-23లో ప్రభుత్వం ఇచ్చిన రుణాలు, అడ్వాన్స్‌లు 150 శాతం మేర పెరిగాయి. సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసింది. 2022-23 బ్జడెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా. ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,829 కోట్లు అందించింది. రాష్టాభివృద్ధి రుణాలపై వడ్డీపై ఖర్చు తక్కువగా అంచనా వేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను భారీగా అంచనా వేస్తున్నారు. ఏపీ నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదు. ఇళ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్‌పామ్ పథకాల నిధులు ఖర్చు కాలేదు. దళితబంధు, రుణమాఫీ పథకాలకు

కేటాయింపుల్లో భారీగా ఖర్చు కాలేదు' అని కాగ్ తన నివేదికలో పేర్కొంది.

------------

వయనాడ్ విపత్తులో 300 దాటిన మృతులు

49మంది చిన్నారుల ఆచూకీ గల్లంతు

వివరాలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

# జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

465 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఖాళీల భర్తీకి, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ లో 45 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశాం. పరీక్షల ప్రిపరేషన్ కు తగినంత సమయం లేదని అభ్యర్థులు కోరడంతో ఆగస్టు నుంచి డిసెంబర్ కు గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా వేశాం. పరీక్షా తేదీలు ఒకటే కాకుండా, పరీక్షల మధ్య ప్రిపరేషన్ కు సమయం ఉండేలా అన్ని నియామక బోర్డులు ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నాయని భట్టి విక్రమార్క ప్రకటించారు. గత ప్రభుత్వం నిర్వహించిన నియామక పరీక్షల పేపర్లు లీకయ్యాయి, పేపర్ల అమ్మకంతో పరీక్షలు రద్దయ్యాయి. పేపర్ లీక్ కారణంగా 2023 మార్చి 17న తొలిసారి గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దయింది. అభ్యర్థుల బయో మెట్రిక్ తీసుకోని కారణంగా హైకోర్టులో రెండోసారి ఎగ్జామ్ రద్దు అయింది. ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి, కొత్త ఛైర్మన్ ను నియమించి వరుసగా పోస్టుల భర్తీని పూర్తి చేశాం. పాత నోటిఫికేషన్లను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్లు విడుదల చేసి, ఎగ్జామ్స్ సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తున్నామని' భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ఇకపోతే షెడ్యూల్ ప్రకారం..వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ నియామకాల కోసం సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల... నవంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. ట్రాన్స్‌కోలోని వివిధ ఇంజినీరింగ్ ఉద్యోగాల కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్.. వచ్చే ఏడాది జనవరిలో నియామక పరీక్షలు చేపడతారు. నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేసి వచ్చే ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహిస్తారు. వివిధ శాఖల్లో గెజిటెడ్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జనవరిలో నోటిఫికేషన్ విడుదల.. ఏప్రిల్‌లో పరీక్షలు చేపడతారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల .. ఏప్రిల్‌లో పరీక్షలు జరుగుతాయి. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ .. మేలో పరీక్షలు చేపడతారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వచ్చే ఏడాది జులైలో నిర్వహించ నున్నారు. ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ విడుదల చేసి ఆగస్టులో పరీక్షలు నిర్వహిస్తారు. డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టులకు వచ్చే ఏడాది జూన్‌లో నోటిఫికేషన్..సెప్టెంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది మేలో మరోసారి గ్రూపు2 నోటిఫికేషన్.. అక్టోబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది జులైలో గ్రూప్-3 నోటిఫికేషన్ నవంబర్‌లో పరీక్షలు జరుపుతారు. సింగరేణిలో పలు ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జులైలో నోటిఫికేషన్.. నవంబర్‌లో పరీక్షలు చేపడతామని ప్రకటనలో వివరించారు.

# టీచర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు

మొదటిపేజీ తరువాయి..

ఈ సమ్మేళనంలో రాజకీయం, స్వప్రయోజనం లేదు. తెలంగాణ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవం అని తల్లిదండ్రులు భావించాలి. అందుకు అందరం కలిసి కృషి చేయాలి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమిస్తాం. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తాం.. ఆ బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుంది. పేద పిల్లలు, దళిత వర్గాల పిల్లలు చదువుకుని బాగు పడితేనే రాష్ట్రం బలపడుతుంది. ఢిల్లీలో మూడుసార్లు కేజ్రీవాల్ గెలిచింది బస్తీల్లో పాఠశాలలు మెరుగుపరచడం వల్లే. మళ్లీ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉండాలంటే మీరు పేదలకు చదువు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారని... తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని వివరించారు. రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నామని చెప్పారు. కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య లాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందని అనుకున్నామని కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశామని అన్నారు. గత పాలకులు ఉపాధ్యాయు లను ఏ విధంగా అవమానించారో చూశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించాం. కానీ హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో.. 26లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు..10వేల ప్రైవేట్ పాఠశాలల్లో.. 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది.. ఇది కఠోర నిజం. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తేనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు. ప్రభుత్వంపై

ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా 1వ తేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నాం. పదిహేనేళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ భవిష్యత్ మా చేతుల్లో కాదు..మీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నేను ఈ స్థాయికి చేరా. అలాంటి ప్రభుత్వ టీచర్లను కలుసుకునేందుకే ఈ ఆత్మీయ సమావేశం. టీచర్లంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలి.. విద్యార్థులకు విద్యనందించాలి. గత ఏడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకు పైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయి. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వం వైపు నుంచి మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించాం. తెలంగాణ బలపడాలి అంటే మనందరం కార్యదీక్షతో పనిచేయాలని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోంది. అందుకే ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. స్కిల్ యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తాం. మీరు నేర్పే విద్యనే రేపటి తెలంగాణ భవిష్యత్‌కు బాటలు వేస్తుంది. పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మీ లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరామ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుతాం

- నాలాలు, భూముల కబ్జాలపై ఉక్కుపాదం
- గంజాయి పేరు చెబితేనే వణకాలి
- శాంతిభద్రతలపై రాజీ పడే ప్రసక్తి లేదు
- మూసీ రివర్ ఫ్రంట్‌తో నగరానికి వన్నె
- హైడ్రా ద్వారా సమగ్ర ప్రణాళిక అమలు
- శాసనసభలో స్వల్పకాలిక చర్చలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్2 నిజం చెపుతాం న్యూస్ )

హైదరాబాద్‌లో భూములు, నాలాల అక్రమాల నివారణకే హైడ్రా తెస్తున్నామని, దీని పరిధి 2వేల కిలోమీటర్లకు విస్తరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైడ్రాపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎస్‌వోటీ, గ్రేహౌండ్స్ తరహాలోనే తమ హయాంలో హైడ్రా తెస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌లో ఇంటి నెంబర్లు మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేలా చేసేందుకే సంస్కరణలు తెస్తున్నామని అన్నారు. వైఎస్ఆర్ .. ఓఆర్ఆర్ నిర్మిస్తే కొందరు దాన్ని తాకట్టు పెట్టారని, ఓఆర్ఆర్‌ను తాకట్టు పెట్టిన వారు సభ నుంచి పారిపోయారని విమర్శించారు. హైదరాబాద్‌లో సరస్సులు మాయమవుతున్నాయి. నాలాల కబ్జాలతో హైదరాబాద్ అతలాకుతలమవుతోంది. మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్‌కు జలాల తరలింపునకు ప్రణాళిక సిద్ధం చేశాం. రూ.6వేల కోట్ల ప్రతిపాదనలు ప్రధాని, జలశక్తిశాఖ మంత్రికి ఇచ్చాం. గతంలో రాత్రి 11 తర్వాత విచ్చలవిడిగా గంజాయి దొరికేది. ఇప్పుడు హైదరాబాద్‌లో ఎవరికైనా గంజాయి అమ్మే దమ్ముందా? పబ్బు, ఫామ్‌హౌస్‌ల్లో డ్రగ్ రాకెట్లతో ఎవరికి సంబంధం ఉందో చర్చించే దమ్ముందా అన్నారు. గంజాయి అంటే జడుసుకునేలా చేస్తున్నామని అన్నారు. శాంతిభద్రతల విషయంలోనూ కఠినంగా

వ్యవహరిస్తున్నామని చెప్పారు. భారాస నేతలు సభలో ఉన్నప్పుడు డ్రగ్ రాకెట్లపై చర్చకు సిద్ధం. మాకు అందరి జాతకాలు తెలుసు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నందున కొన్ని అంశాలపై చర్చించట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి భిన్నాభిప్రాయాలు ఉన్నా హైదరాబాద్ అభివృద్ధికి వారిద్దరూ కృషి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా చెప్పారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును వైఎస్ఆర్ మణిహారంగా తీర్చిదిద్దారని రేవంత్ రెడ్డి కొనియాడారు. ఓఆర్ఆర్ లోపల నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు హైడ్రాను సిద్ధం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. లాంగ్వేజ్, నాలెడ్జ్ వేర్వరని కేటీఆర్ తెలుసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవు పలికారు. అవతలి వారిని అవహేళన చేయకూడదనే అవగాహన ఆయన ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో గజ్వేల్‌కు ఇచ్చిన నీరు శ్రీపాద ఎల్లంపల్లి పైప్ లైన్‌కు బొక్కపెట్టి తీసుకెళ్లినట్లు సీఎం ఆరోపించారు. దానం నాగేందర్ సభలో మాట్లాడితే తప్పేంటని, ఓ సభ్యుడికి మైక్ ఇవ్వొద్దనే అధికారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎక్కడిదని సీఎం ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యుల తీరును ఓపికతో చూస్తున్నామని.. కోమటిరెడ్డి, సంపత్‌ని గత సభలో ఏం చేసారో మనం చూడలేదా? అని అన్నారు. ఓ అరడజను మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేస్తే గాని వారికి బుద్ధి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కాళేశ్వరం కట్టడం, కూలడం రెండూ జరిగిపోయినట్లు రేవంత్ రెడ్డి అన్నారు. అయినా ఇంతవరకు ఎలాంటి డీపీఆర్ లేదని, కానీ మూసీ అభివృద్ధి పనులు మొదలు పెట్టకముందే కేటీఆర్ డీపీఆర్ అడుగుతున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. మూసీ కబ్జాలను త్వరలోనే

తొలగిస్తామని వెల్లడించారు. అలాగే అక్రమంగా నిర్మించిన 10,800ఇళ్లు మూసీపై ఉన్నాయని, వారందరికీ ప్రత్యమ్నాయం చూపించి భూమి కేటాయిస్తామన్నారు. హైదరాబాద్‌లో రోడ్లపై నీరు ఆగకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గుర్తించిన 141ప్రాంతాల్లో డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఉంటారని, ఆఫీసులకే పరిమితం అయిన అధికారులను ఫిజికల్ పోలిసింగ్ చేపిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. అధికారులు రోడ్లపైకి రాకపోతే తానే వస్తానంటూ సీఎం చెప్పారు. బీఆర్ఎస్ హయాంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రైమ్ రేటు తగ్గినట్లు సీఎం చెప్పుకొచ్చారు. అవసరాన్ని బట్టి ఒక్కో ప్రభుత్వ సంస్థను ఒక్కో సందర్భంలో తీసుకొచ్చారని, అలాగే ఇప్పుడు కాంగ్రెస్ హైడ్రాను తీసుకువస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ 300 ఏళ్ల క్రితమే అద్భుతంగా డిజైన్ చేయబడిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవాస్తవాలు ప్రచారం చేసి బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని, రాష్ట్రాన్ని బలహీనం చేయాలని చూస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. హైదరాబాద్ సిటీ విస్తరిస్తోందని కాబట్టే హైడ్రాను తీసుకొచ్చామని అన్నారు. 2వేల చ.కీ.మీ వరకు హైడ్రాను విస్తరిస్తామని తెలిపారు. హైడ్రాను 12 జోన్లుగా విభజించి.. జోన్ కు ఓ ఆఫీసర్ ను పెడతామన్నారు.గతంలో కండ్లముందే చెరువులు, నాలాలు కబ్జాకు గురైయ్యాయని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని గుర్తుచేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా ఉంటామని సీఎం తెలియజేశారు. నాలాలు, చెరువులు కబ్జా చేయాలంటే వణుకు పుట్టేలా చర్యలు తీసుకుంటామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. హైదరాబాద్ విస్తరిస్తుందనే ప్రపంచ దేశాల్లో స్టడీ చేసి హైడ్రాను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. నిజాం, ఉస్మాన్ సాగర్ వల్లే ఈరోజు హైదరాబాద్ కు తాగునీరు అందుతున్నందని తెలిపారు. మూసీని లండన్ థేమ్స్ నదిగా సుందరీకరణ చేస్తామని తెలిపారు. మూసీ రివర్ ప్రాజెక్ట్ కోసం గ్లోబల్ టెండర్ల పిలుస్తామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించారని.. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకు తాకట్టు పెట్టిందని విమర్శించారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 2 (నిజం చెపుతాం)

ఈరోజు హైదారాబాద్ ఎల్ బి స్టేడియం నందు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలి నిర్వహిస్తున్న సమావేశానికి బయలుదేరిన మిర్యాలగూడ ఉపాధ్యాయుల వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే వారికి మేలు జరుగుతుంది అని భావించారు .. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి గత 10 ఏళ్ల పాలనలో ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని , వారు ఎదుర్కున్న ఇబ్బందులను గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 వేల మందిలి ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ఇచ్చి వారికి అండగా నిలిచారు .. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మెరుగు పరచాలి అంటే ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం కావున వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలి వారికి అండగా నిల్చుంటే వారి బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వర్తిస్తారు అని అన్నారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా ఉపాధ్యాయులు ప్రమోషన్స్ కోసం ఎన్నో సార్లు ప్రభుత్వానికి విన్నపించుకున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం చలించలేదు.. చివరిగా 2009 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు ప్రకటించారు మళ్ళీ ఇప్పుడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మా ఉపాధ్యాయులకు న్యాయం చేసారు అని వారు కృతజ్ఞతలు తెలియజేశారు.. కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి సతీష్

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 2 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలువేరు లింగమ్మ, 60000,ఏనుగు రాఘవేంద్ర 32000,ఉష్కా గుల పద్మ 60000,గొల్లూరి శివశంకర్18500 ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,సిఫార్సు చేయగా ఈ చెక్కులను మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి సతీష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,ఎండి అక్బర్ అలీ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్,రాత్తి పెల్లి యాదయ్య,ఉప్పరగోని యాదయ్య,ఉప్పల రాజయ్య, జక్కల యాదయ్య,గుత్త శేఖర్ రెడ్డి, దూసరి వెంకటేష్ గౌడ్, తెలుగు ప్రభ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,ఉప్పల నాగరాజు, విడం సాయి కిషోర్ నేత, బల్గూరి శివ, బద్దం గిరి గౌడ్,గునిగంటి రాజు,చిలువేరు శంకర్,అబ్బన గోని వంశీ, బల్గూరి నవీన్,చిలువేరు మల్లేష్,అబ్దుల్లాక్,కిష్టం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 2 (నిజం చెపుతాం). టిపిసిసి నెంబర్ కృష్ణయ్య జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల్లా శ్రీనివాస్, తలకొప్పుల సైదులు మిర్యాలగూడ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్ వేములపల్లి మండల అధ్యక్షుడు కాంత రెడ్డి దామరచర్ల మండల అధ్యక్షులు గాజుల శీను సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామలింగయ్య యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశం కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

## ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ సాధించిన లావణ్య



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 2(నిజం చెపుతాం)

పెంటమళ్ల లావణ్య, మిర్యాలగూడ పట్టణానికి చెందిన పెంటమళ్ల జగ్గయ్య మరియు బేబమ్మల కుమార్తె, ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రెరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టాను సాధించారు. ఆమె పరిశోధన "ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లైబ్రెరీ సర్వీసెస్ ఫర్ జర్నలిస్ట్ ఇన్ - హైదరాబాద్" అనే అంశంపై జరిగింది.

పర్యవేక్షణ: ఆమె పరిశోధన డాక్టర్ ఆర్ కె పవన్ కుమార్ (రిటైర్డ్) పర్యవేక్షణలో జరిగింది.పరిశీలన: ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు పరిశోధన గ్రంథాన్ని పరిశీలించి, లావణ్యకు పి హెచ్ డి పట్టాను ప్రదానం చేశారు.ప్రస్తుతం ఉద్యోగం: లావణ్య ప్రస్తుతం తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో సూర్యాపేటలో లైబ్రేరియన్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

అభినందనలు:

1. డాక్టర్ జె. వివేకవర్ధన్ (విభాగం హెడ్)2. డాక్టర్ ఎస్. యాదగిరి (అసోసియేట్ ప్రొఫెసర్)3. డాక్టర్ ఏ ఎస్ చక్రవర్తి (అసోసియేట్ ప్రొఫెసర్)

4. డాక్టర్ చేగోని రవికుమార్ (సిటీ కళాశాల లైబ్రేరియన్)5. డాక్టర్ ఎ దుర్గాప్రసాద్ (నల్గొండ ఎన్ జీ కాలేజీ లైబ్రేరియన్)

# మునీర్ అహ్మద్ షరీఫ్ కు క్యూ కడుతున్న పురస్కారాలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 2(నిజం చెపుతాం)

- **ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 'మునీర్' మేనియా**
- **వరుస అవార్డులతో జనప్రభంజనం సృష్టిస్తున్న సమాజ సేవకుడు**
- **అభ్యుదయ భావాలకు నిలువెత్తు నిదర్శనం**
- **పేదల వైద్యుడికి పురస్కారాల క్యూ**
- **మెరుపు వేగంతో దూసుకెళ్తున్న జనయేత్రి సేవా కార్యక్రమాలు**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మునీర్ మేనియా కొనసాగుతోంది. పేదల వైద్యుడిగా జననీరాజనం సొంతం చేసుకున్న ఆయనకు పురస్కారాలు క్యూ కడుతున్నాయి. నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ పేరు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా సామాజిక సేవా కార్యక్రమాలతో ఆయన తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పుర ప్రముఖులు, అధికారులతో పాటు ప్రజా ప్రతినిధుల మన్ననలను పొందారు. విశేష ప్రజాదరణ ఆయన సొంతం. వరుస అవార్డులతో జనప్రభంజనం సృష్టిస్తున్న సమాజ సేవకుడిగా గుర్తింపు పొందారు. ఆయన సేవలను గుర్తించి ఇప్పటికే రెండు ప్రఖ్యాత వర్సిటీలు గౌరవ డాక్టరేట్స్ ప్రదానం చేశాయి. బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా, సర్దార్ వల్లభ భాయ్ పటేల్ స్మారక పురస్కారం, కాళోజీ నారాయణ రావు అవార్డు, కరో నా వారియర్స్ అవార్డు, రాష్ట్రీయ సేవా రత్న అవార్డు వంటి అనేక అవార్డులు ఇప్పటికే ఆయన అమ్ముల పొదిలోకి వెళ్లిపోయాయి. మండు టెండల్లో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాల ఏర్పాటు, ఎముకలు కొరికే చలికాలంలో నిర్భాగ్యులకు, పుట్ పాత్ పై జీవనం కొనసాగించే యాచకులకు ప్రతి ఏడాది ఆయన ఉన్ని దుస్తులను, దుప్పట్లు పంపిణీ చేస్తుంటారు. కులమతాలకు అతీతంగా ఆయన సేవా కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయాలనే ఉద్దేశంతో ఆయన ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్స్ ద్వారా బ్లడ్ డోనార్స్ సభ్యులు ప్రాణదాతలుగా అందరి దీవెనలు, ప్రశంసలను పొందుతున్నారు. రక్తదాన శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు యువతను ప్రోత్సహిస్తున్నందుకు గానూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ను నాటి నల్లగొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌరవ్ ఉప్పల్ మెమెంటో, ప్రశంసా పత్రంతో సత్కరించారు.

డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అభ్యుదయ భావాలకు నిలువెత్తు నిదర్శనం. కొవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆయన సర్వమత సౌభ్రాతృత్వాన్ని చాటారు. ప్రతి ఏడాది

పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేస్తున్నారు. ఆపదలో ఉన్న అభాగ్యులకు ఆదుకుంటున్నారు. లక్ష్మీకటాక్షానికి నోచుకోని సరస్వతీ పుత్రులకు, విద్యా కుసుమాలకు ఆర్థిక చేయూత అందిస్తున్నారు. మూడేండ్ల కిందట జనయేత్రి ఫౌండేషన్ స్థాపించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సమాజ సేవకులందర్నీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చారు. అందరినీ సమాజ సేవా మార్గం వైపునకు నడిపిస్తున్నారు. డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ సారథ్యంలో నిర్వహించబడుతున్న జనయేత్రి ఫౌండేషన్ కు ప్రతిష్టాత్మక మదర్ థెరిస్సా అవార్డు వరించింది. ఈ అవార్డును గతవారం ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అందుకున్నారు. డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ నిర్వర్తిస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి. ఆయన స్ఫూర్తి తో యువత దుర్వ్యసనాల బారినపడకుండా సమాజ సేవా కార్యక్రమాల వైపునకు ఆకర్షితులవుతున్నారు. సమాజాభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందనే హితోక్తికి సార్థకత్వం కల్పిస్తున్న మార్గదర్శి డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్. ఏ హమీద్ షేక్

# షీ టీం మిర్యాలగూడ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు లైంగిక దాడి రోడ్డు భద్రత పై అవగాహన




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 2 (నిజం చెబుతాం)

ఎస్ఐ కోటేష్, ఏఎస్ఐ తబిత, ఏఎస్ఐ బిక్షం మరియు షి టీం మిర్యాలగూడ వారు పాల్గొన్నారు అవగాహన అంశాలులి:

1. లిమందులులి:
   - మాదక ద్రవ్యాల వాడకంతో కలిగే హానికర ఫలితాలు.
   - యువతను దారితప్పించే ప్రమాదం.
   - మానసిక ఆరోగ్యంపై దుష్ప్రభావాలు.
2. లిసైబర్ నేరాలులి:
   - ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, హ్యాకింగ్.
   - వ్యక్తిగత సమాచారం దోపిడీ.
   - సైబర్ భద్రత, జాగ్రత్తలు.
3. లిఈవ్-టీజింగ్లి:
   - మహిళలపై అనుచిత ప్రవర్తన.
   - చట్టపరమైన చర్యలు, ఫిర్యాదుల ప్రాముఖ్యత.
4. లిబాల్య వివాహాలులి:
   - బాల్య వివాహాల నిషేధం.
   - బాలికల విద్య, భవిష్యత్.
5. లిలైంగిక దాడిలి:
   - బాధితుల పట్ల సహాయం.
   - చట్టపరమైన రక్షణ, న్యాయ పరిరక్షణ.
6. లిసైబర్ మోసాలులి:
   - ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు.
   - విపరీత ఆఫర్లు, అసత్య ప్రకటనలు.
7. లిఅత్యవసర స్పందన మద్దతు వ్యవస్థలి:
   - 112 హెల్ప్‌లైన్ సేవలు.
   - అత్యవసర పరిసరాల్లో స్పందన విధానం.
8. లిరోడ్డు భద్రతలి:
   - ట్రాఫిక్ నియమాలు, చర్యలు.
   - హెల్మెట్లు, సీటు బెల్టు, జాగ్రత్తలు.
9. లిషి బృందం సేవలి:
   - మహిళల రక్షణ కోసం ప్రత్యేక బృందం.
   - ఫిర్యాదుల స్వీకరణ, చర్యలు.
10. లిటి సేఫ్ యాప్‌లి:
    - ఆన్‌లైన్ భద్రతా యాప్.

అత్యవసరాల్లో సహాయం, ఫిర్యాదుల దాఖలు. ఈ విషయాలపై విద్యార్థినులకు అవగాహన కలిగించారు

# ఆలగడప లో రోడ్డు ప్రమాదం ఒకరు మృతి -ఎస్సై నరేష్



మిర్యాలగూడ మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 2(నిజం చెపుతాం). ఉదయం ఆరు గంటల 30 నిమిషాలకు ఆలగడప గ్రామస్తుడగు ఇంద్రపల్లి సైదులు తండ్రి నరసయ్య 42 సంవత్సరాలు గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్నటువంటి ఇంటికి వచ్చు క్రమంలో జాతీయ రహదారి కోదాడ జడ్చర్ల ఎన్ హెచ్ 167 రోడ్డుపై దాటుతుండగా ఏపీ 40 సిడి 4456 నెంబర్ గల మారుతి సుజుకి కార్ ఢీకొన్నది తలకు తీవ్రమైన గాయం కావడంతో ముందు మిర్యాలగూడలోని అపోలో రీచ్ హాస్పిటల్కు తీసుకు వెళ్ళగా మెరుగైన వైద్యం కొరకు నల్లగొండ హాస్పిటల్ కు రిఫర్ చేశారు అక్కడికి తీసుకెళ్లిన తర్వాత చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతుడి సొంత అన్న సోమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కార్ డ్రైవర్ వీరాంజనేయులు పై కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నాము శవాన్ని పోస్టుమార్టం అనంతరం వాళ్లు సోదరుడికి అప్పగించడం జరిగింది మృతుడు అవివాహితుడు. ఎస్సై నరేష్ మిర్యాలగూడ.

# మహాత్మా జ్యోతిభాపులే ప్రిన్సిపాల్ గా కుందూరు నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరణ..!



స్వాగతం పలికిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది

చౌటుప్పల్,ఆగస్టు 2. (నిజం చెపుతాం):

పోచంపల్లి కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ గా కుందూరు నారాయణరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారికి ఏటిపి అనురాగిణి, ఉపాధ్యాయులు, లెక్చరర్స్,విద్యార్థులు వారికి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికి శాలువతో సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది నేడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని గొప్ప స్థాయిలో స్థిరపడి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ అనురాగిణి,ఫిజికల్ డైరెక్టర్ గడ్డంరామయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 100 అడుగుల జాతీయ జెండా పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 2 (నిజం చెపుతాం)

మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గారు ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్ లో మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేయబడుతున్న 100 అడుగుల జాతీయ జెండా పనులను ఇటీవల పరిశీలించారు. ఈ జెండాను ఆగస్టు 15వ తారీఖున స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ ప్రాజెక్టు ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్ లో, సమాజానికి గౌరవప్రదమైన జాతీయ జెండాను స్థాపించడంలో ఒక ముఖ్యమైన అడుగు. మున్సిపల్ నిధులను ఉపయోగించి, ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడానికి చైర్మన్ తిరునగరు భార్గవ్ గారు పర్యవేక్షణ చేస్తున్నారు. జెండా స్థలాన్ని పరిశీలించిన సమయంలో, పనుల పురోగతిని పరిశీలించి, త్వరగా పూర్తి చేసే విధానాలను చర్చించారు. ఆయన మాట్లాడుతూ, ఈ జెండా స్థానిక ప్రజల పట్ల గర్వాన్ని, దేశభక్తిని కలిగించడానికి మరియు ముఖ్యమైన వేడుకలకు స్ఫూర్తినిచ్చేందుకు కీలకమని చెప్పారు.మున్సిపల్ అధికారులు మరియు కాంట్రాక్టర్లతో కలసి, ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ జాతీయ జెండా ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్ కి ఒక ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని మరియు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు.

## ప్రధాని మోడీకి మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేసిన బిజెపి



మునుగోడు ఆగస్టు 02 (నిజం చెబుతాం): ఈరోజు మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి పార్టీ దళిత మోర్చా అధ్యక్షుడు పందుల యాదయ్య ఆధ్వర్యంలో గత 31 సంవత్సరాల మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం ఫలితంగా నరేంద్ర మోడీ సహకారంతో ఏబిసిడి వర్గీకరణ అనుకూలమైన తీర్పు ధర్మాసనం ఇవ్వడంతో ప్రధాని నరేంద్ర మోడీ కి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెంబల జానయ్య, జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్ గౌడ్, జిల్లా నాయకులు కందుల నరసింహ, బొడ్డు నాగరాజు, ప్రధాన కార్యదర్శులు మోగదాల శంభు, అక్కినపల్లి సతీష్, మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, చోల్లేటి బ్రహ్మాచారి, కర్నాటి లింగయ్య, మాజీ వార్డు సభ్యులు ఎర్రబెల్లి శంకర్ రెడ్డి, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శంకర్, పందుల నరేష్, దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ల రాము, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్ యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు జీడిమెట్ల రవీందర్, భూత్ అధ్యక్షులు జక్కలి కృష్ణ, దండు స్వామి, భారతీయ జనతా పార్టీ బూత్అధ్యక్షుడు చల్మెడ కర్నాటి రమేష్ గౌడ్, నందిపాటి శంకర్,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఉద్యమ కళాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి-తెలంగాణ కళావేదిక



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 2 (నిజం చెపుతాం)

తెలంగాణ ఉద్యమకారులు రాత్రి అనక పగలనకా ఎంతో చెమటోడ్చి తన ఆటపాటల ద్వారా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకమంది ఉద్యమ కళాకారులను గుర్తించడంలో విఫలము చెంది కేవలం కొద్దిమందికి మాత్రమే సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలంగాణ కళావేదిక మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు రెముడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో నియోజకవర్గస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎంతోమంది కళాకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని, సాంస్కృతిక సారథి కంటే ముందు గతంలో కళాకారులకు డిపిఆర్ఓ ద్వారా ప్రోగ్రామ్స్ వచ్చేవని తద్వారా కొంత ఉపాధిని పొంది కుటుంబ పోషణ జరిగేదని కనీసం ఇప్పుడు అది కూడా లేక కళాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్యాయం జరిగినా ఉద్యమ కళాకారులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల గుర్తించి వారికి సంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని అన్నారు. త్వరలో మిర్యాలగూడలో కళాకారుల ఆధ్వర్యంలో నిరుద్యోగ ఉద్యమ కళాకారుల దుఃఖాల ధూంధాం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దారం మల్లేష్ యాదవ్ అంకె పాక కోటేష్, కందుకూరి సుదర్శన్, నకిరేకంటి వేణు, సైదులు, సామ్రాట్, జానయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎఫ్ పంతంగి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు



చౌటుప్పల్,ఆగస్టు2 (నిజంచెపుతాం):

రాష్ట్రాల వారిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టులో తీర్పు వచ్చిన సందర్భంగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎఫ్ గ్రామ శాఖ ఆధ్వర్యంలోసంబరాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి,స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నమ్ముకున్న సిద్ధాంతం కోసం అలుపెరుగని, మొక్కవోని దీక్షతో పోరాటం చేసి నేడు మాదిగ జాతి విజయం సాధించింది అంటే అది మందకృష్ణ మాదిగ పోరాట పటిమేనని ఇలాంటి వ్యక్తులు మన జాతిలో పుట్టడం మాదిగ జాతి యావత్తు గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బోయ లింగస్వామి,బోయ సంజీవ,బోయ నరసింహ,బోయ యాదయ్య,బర్రె శంకరయ్య,కాకి జ్యోతి బస్,బోయ వెంకట్,చేకూరి బాబు,బోయ నిరంజన్,బోయ సంపత్,ఎండి ఖాదర్ బోయ అరవింద్, రాజు,జోసఫ్,రాకేష్, ఎండి అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ...



సీఎం రేవంత్ రెడ్డి గారి నిర్ణయాన్ని హర్షిస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో పాలాభిషేకం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 02(నిజం చెపుతాం)

30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని నిన్న భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కన్నా ముందే వర్గీకరణలను అమలు చేస్తామని ప్రకటించడాన్ని ఆశిస్తూ.. శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ లు మాట్లాడుతూ... సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని ఆనాటి సోనియా గాంధీ గారి నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రధానిగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చొరవతో అప్పటి పార్లమెంట్ స్పీకర్ మీరా కుమార్ సహకారంతో ఉష మెహర కమిషన్ ఏర్పాటు చేయడంతో దేశవ్యాప్తంగా కమిషన్ పర్యటించి క్షేత్ర స్థాయి నుంచి ఎస్సీ రిజర్వేషన్ల అమలు తీరును పరిశీలించి గణాంకాలు వివరాలు తీసుకొని విద్యా ఉద్యోగ రాజకీయ సామాజిక అన్ని రంగాలలో మాదిగలు మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోతున్నాయని 70 శాతం జనాభా ఉండి కూడా 10 శాతం రిజర్వేషన్ మాత్రమే అనుభవిస్తున్నారని కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగానే సుప్రీంకోర్టు నిన్న చారిత్రాత్మకమైన తీర్పు వెలువరించిందని తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని రాష్ట్రాల కన్నా ముందే ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించడం అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని నిండు సభలో చెప్పడాన్ని హర్షిస్తున్నామని ఈ అంశంలో తమ వంతు పాత్ర పోషించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులకు బృందానికి న్యాయవిభాగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్,ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్,కౌన్సిలర్ ఈరపాక నర్సింహ,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొండపురం గణేష్,జిల్లా కార్యదర్శి దేవరకొండ మహేష్, పోలిశెట్టి అనిల్, పల్లెర్ల యాదగిరి,గ్యాస్ చిన్న, సాల్వేరు ఉపేందర్, మాదాసు గోవర్ధన్, బొల్లెపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువ నీటి విడుదలతో రైతుల సంబురాలు..ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 2 (నిజం చెపుతాం)

ఈరోజు గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లి

సాగునీటిపారుదలశాఖామాత్యులు లి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి మరియు దేవరకొండ శాసనసభ్యులు లి నేనావత్ బాలునాయక్ తోలి కలిసి బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్ లో హిల్ కాలనీ, బుద్ధవనం, నాగార్జున సాగర్ చేరుకొని. నాగార్జున సాగర్ డ్యాం, లెఫ్ట్ కెనాల్ హెడ్ రెగ్యూలేటర్ నుంచి సాగునీరు విడుదల చేయడం జరిగింది. . అనంతరం పెద్దలు ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి లి ఆధ్వర్యంలో సాగర్ వరద కాలువను విడుదల చేయడం జరిగింది.. ఈ సందర్భంగా రైతులు ఆనందంతో సంబురాలు చేసుకున్నారు .. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అంటూ రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు..

## యాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవ వేడుకలు



జర్నలిస్టుల సమస్యల సాధనకై కృషి చేస్తాం

యాదాద్రి భువనగిరి ప్రెస్ సొసైటీ ఉపాధ్యక్షులు గడ్డమీది చంద్రం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 02(నిజం చెపుతాం)

జర్నలిస్టుల హక్కులు,సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని యాదాద్రి భువనగిరి ప్రెస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గంధమల్ల రాజు, ఉపాధ్యక్షులు గడ్డమీది చంద్రం అన్నారు. యాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తా కేక్ కట్ చేసి జర్నలిస్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు ఐక్యంగా ఉండి ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేసుకోవాలని వారు పేర్కొన్నారు. సొసైటీ తరపున ఆపదలో ఉన్నా జర్నలిస్టులను సహాయ సహకారాలు అందజేశాఅని, భవిష్యతికి అండగా ఉంటామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చే విధానంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గడసందుల నాగరాజు,కోశాధికారి అరె కుమార్,కమిటీ సభ్యులు బాబు,కురెళ్ల మల్లేశం, ఉదయ్ రెడ్డి,లక్ష్మీ నారాయణ,కిషన్,మహేష్, బాలకృష్ణ,చరణ్,బలరాం రెడ్డి,ఫణిదర్,సురేష్, రహమాన్,ఫిరోజ్,తో పాటు సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సమస్యలపై పోరాటం చేయాలి



సంగిశెట్టి క్రిస్టఫర్

వలిగొండ ఆగస్టు 2 (నిజం చెపుతాం)

తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు వలిగొండ పట్టణానికి చెందిన గంధమల్ల బాలయ్యను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మంటి లింగయ్య, ఉద్యమ నాయకులు మంటి రమేష్, ఎక్కలదేవి శ్రీనివాస్, గంగదారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు




యువత డ్రగ్స్ కు, గంజాయికి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు-డివైఎఫ్ఐ

వలిగొండ ఆగస్టు 2 (నిజం చెపుతాం)

సమాజంలో నేటి యువత డ్రగ్స్, గంజాయికి బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ యువతకి పిలుపునిచ్చారు. శుక్రవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు మన ఆరోగ్యమే ముద్దు అనే పోస్టర్ స్థానిక ఎస్ఐ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారంగా మారుతున్నారని, డ్రగ్స్, గంజాయి వల్ల ఆరోగ్యాలు పాడు అవడమే కాకుండా కుటుంబానికి ఆర్థికపరంగా ఇబ్బందులు పెడుతున్నారని వారు అన్నారు. సాధారణంగా గ్రామాలలో అనేక మంది యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకోవడమే కాకుండా చెడు వ్యసనాలకు పాల్పడుతున్నారని వారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ డ్రగ్స్, గంజాయి కదలికలు కనిపించినా వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని యువత విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉపాధి కోసం ప్రయత్నం చేయాలని వారు అన్నారు. డివైఎఫ్ఐ చేసే ఈ కార్యక్రమానికి పోలీస్ యంత్రాంగం నుండి ఎప్పుడు సహకారం ఉంటుందని మరికొన్ని అవగాహన సదస్సులు నిర్వహించాలని వారు అన్నారు. ఈ సందర్బంగా స్థానిక ఎస్సై మహేందర్ లాల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక మంది విద్యార్థులు, యువత డ్రగ్స్ మహమ్మారికి బానిసలుగా మారి గ్రామాలలో ప్రమాదకర వాతావరణన్ని తీసుకొస్తున్నారని వారు అన్నారు. ఎప్పటికప్పుడు పోలీసు యంత్రాంగం డ్రగ్స్ గంజాయిపై దృష్టి పెట్టి జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చాలని వారు కోరారు. వీరితోపాటు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, మల్లేశం, గణేష్ యువత, పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు.

## అంగన్వాడి పాఠశాలలో తల్లిపాల అవగాహన ర్యాలీ



మునుగోడు ఆగస్టు 02 (నిజం చెబుతాం): మునుగోడు మండలం సింగారం గ్రామంలోని అంగన్వాడీ పాఠశాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలను అందించాలని చెప్పారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, డబ్బపాలు పిల్లల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జి.యశోద, మైబు, ఆశ వర్కర్ సుగుణ, పాఠశాల ఉపాధ్యాయుడు నరేందర్, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు...

## కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న కేంద్ర ప్రభుత్వం




మునుగోడు ఆగస్టు 02 (నిజం చెబుతాం): ఈరోజు మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా సెంటర్లో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 మరియు 2025 బడ్జెట్లో రైతులకు అనుకూలమైన బడ్జెట్ పెట్టలేదని రైతు సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం రైతు సంఘం జిల్లా కార్యదర్శి బండ శ్రీశైలం కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ కాయతలను దహనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మునుముందు ఇలాంటి బడ్జెట్ లు పెడితే రైతులు రైతు కూలీలు తీవ్రంగా నష్టపోయి రాబోవు రోజుల్లో రైతులు వ్యవసాయం కూడా చేయలేని పరిస్థితి దాపరిస్తుందని రైతులు అన్నము రామచంద్ర అంటూ బాధపడాల్సి వస్తుంది అని వారన్నారు కేంద్రంలో పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ సాధారణ ప్రజలను మోసం చేసి వీరు నుండి పన్నులు వసూలు చేసి కార్పొరేట్ శక్తులకు ఆదాని అంబానీ లకు కట్టబెడుతున్నారని ఇలాంటి బడ్జెట్లపై రైతులు రైతు కూలీలు రైతు సంఘాలు ప్రజలు తిరగబడాలని మునుముందు ఉద్యమాలకు సిద్ధం కావాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు, వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, యువజన నాయకులు బండారు శంకర్, దుబ్బ వెంకన్న, కురుమర్తి ముత్తయ్య, ఎస్ఆర్ఎన్ శీను, వరికుప్పల ముత్యాలు, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు ...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# దేవాలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయల విరాళం.....



చింతపల్లి. ఆగస్టు 2 నిజం చెపుతాం.

దైవ సంకల్పం లేకుంటే ఏ వ్యక్తి మానవ సమాజంలో మనుగడ పొందలేడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కర్మాన్ గాట్ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ నల్ల సుమిత రఘు మా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాదులో ని తన నివాసంలో చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి గ్రామ ప్రజలు,దేవాలయ కమిటీ సభ్యులు వారిని కలుసుకొని గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయం గుడి నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఇటీవలవారిని కోరారు.నేడు వారికి 10 లక్షల రూపాయల ను వారు ఆలయ కమిటీ నిర్మాణ సభ్యులకు అందజేశారు. సందర్భంగా వారు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ దేవాలయం పూర్తి అయ్యేంతవరకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారు పేర్కొన్నారు. అదే విధంగా గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. మల్లారెడ్డి పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచేందుకు గ్రామానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి దేవాలయ నిర్మాణాభివృద్ధికి సహకరిస్తున్న నల్ల రాఘమరెడ్డి కుటుంబానికి గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహక సభ్యులు,గ్రామ ప పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి.



మెడికల్ క్యాంపును ప్రజలు వినియోగించుకోలాలి.

నేరేడుచర్ల పి హెచ్ సి డాక్టర్ పి. నాగిని.

నేరేడుచర్ల ఆగష్టు 2(నిజం చెపుతాం న్యూస్):

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల మండల వైద్యాధికారిని డాక్టర్ పున్నా నాగిని అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని రెండో వార్డు పరిధిలో డాక్టర్ పున్నా నాగిని ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి,రక్త పరీక్షలు చేసి,అవసరమైన మందులు పంపిణీ చేశామన్నారు.ప్రజలందరూ మెడికల్ క్యాంపు ను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగనాగయ్య ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దగ్గు, జలుబు,జ్వరం లాంటి వ్యాధులు సంభవించినప్పుడు వెంటనే డాక్టర్ని సంప్రదించాలని తెలిపారు. వర్షాకాల నేపథ్యంలో దోమలు ఈగలతో సీజనల్ వ్యాధులు వస్తాయని,గోరువెచ్చని నీటిని తాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్,రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగా నాగయ్య,భరత్, నాగేష్,రామ్ రెడ్డి,పీహెచ్సీ హెల్త్ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ క్యాంపులో పండ్లు బ్రెడ్ పంపిణీ

నేరేడుచర్ల పట్టణంలోని రెండో వార్డ్ లో ఏర్పాటు చేసిన మెడికల్ హెల్త్ క్యాంపులో ఐక్య పాస్టర్స్ ఫెలో షిఫ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ఎల్లాపురం గ్రామం ప్రాథమిక పాఠశాలలో మైక్ సెట్ బౌకరణ.



లయన్స్ క్లబ్ సభ్యుడు కట్టా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో.పాలక వీడు ఆగస్టు 2 నిజం చెపుతాం న్యూస్:

లయన్స్ క్లబ్ ఆప్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పాలకీడు మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్లాపురంలో మైక్ సెట్ పంపిణీ కార్యక్రమంలైన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మరియు జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి గార్లు మాట్లాడుతూ తన జీవితంలో నేను చేసే సేవ ఆర్థిక సాయం పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగ అదేవిధంగా సేవ మార్గముగా ఆలోచించి కట్టా శ్రీనివాసరెడ్డి స్కూల్ అసిస్టెంట్ గారి ఆర్థిక సాయంతో దాదాపు 4000 రూపాయల విలువగల మైక్ సెట్ పాఠశాలకు అందించడం జరిగింది వారు విద్య మీద దృష్టి పెట్టి ఇంకా కొన్ని పాఠశాలకు స్కూల్ గేట్స్ విద్యార్థులకు నోట్ బుక్స్ ఇవ్వడం జరిగినది ఇట్టి సేవా కార్యక్రమాలు ఉపయోగించుకొని మంచిగా చదువుకోవాలి కోరనైనదిఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్ గారు లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుంర్రెడ్డి సైదిరెడ్డి గారు పాఠశాల ఉపాధ్యాయులు ధర్మరాజు గారు అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు

# జీవో నెంబర్ 10 రద్దు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి



ఏఐటీయూసీ రాష్ట కార్యదర్శి మేకల శ్రీనివాసు రావు

అంగన్వాడీ టీచర్లు హెల్పర్ లు నాగారం (మండలం) సెక్టార్ భారీ చేరిక

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 2 నిజం చెపుతాం

అంగన్వాడి టీచర్లు ఆయాలకు అరకొరగా రిటైర్మెంట్ బెనిఫిట్ నిర్ణయిస్తూ టి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్10ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావుఅంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణ కుమారి డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిహెచ్ సీతామహాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు గత సంవత్సరం టిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు లక్ష రూపాయలు ,50,000 చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్ నిర్ణయిస్తూ జీవో నెంబర్ 10 విడుదల చేశారు ఈ జీవో వల్ల అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తీవ్రంగా నష్టపోతున్నామని భావించి రాష్ట్రంలో సెప్టెంబరు 11వ తేదీ నుండి 24 రోజులు సమ్మె నిర్వహించారు ఈ సమ్మె సందర్భంగా ఆనాటి ఆర్థిక మంత్రి హరీష్ రావు యూనియన్లతో చర్చలు జరిపి అంగన్వాడీ టీచర్ కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని హామీ ఇచ్చారు అలాగే సమ్మె కాలపు వేతనాలు కూడా చెల్లిస్తామని చెప్పారు కానీ ఆచరణకు నోచుకోలేదు సమ్మె సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్వాడి సమ్మె శిబిరాలను సందర్శించారు అంగన్వాడి టీచర్ల ఆయాల డిమాండ్లు న్యాయసమతమైనవని తాము అధికారంలోకి వస్తే అవన్నీ అమలు చేస్తామని హామీ ఇచ్చారు లికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీల అమలు చేయడానికి ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదు. ఏ జీవో నెంబర్ 10 వలన నష్టపోతున్నామని 24 రోజుల సమ్మె చేశారో అదే జీవోను అమలు చేయాలని లికాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వటం విడ్డూరంగా ఉందని వారన్నారు. ఇప్పటికే అస్సాము, గోవా లాంటి రాష్ట్రాల్లో అంగన్వాడీ టీచర్ కు ఆరు లక్షలు ఆయాకు మూడు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తున్నారు ఆ రాష్ట్రాల్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని డిమాండ్ చేసారు . ఇవే కాకుండా అంగన్వాడీ టీచర్లు ఆయాలు క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివిధ డిపార్ట్మెంట్ల పని అంగన్వాడి వర్కర్లతో చేయించడం వలన ప్రీ స్కూల్ పిల్లల హాజరు తగ్గిపోతుందని ప్రైవేటు కాన్వెంట్లు పుట్టగొడుగుల్లా వీధికి ఒకటి వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ప్రైవేట్ కాన్వెంట్ల వలన అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలు ప్రైవేట్ కాన్వెంట్లకు వెళ్తున్నారని దీనివలన అంగన్వాడి కేంద్రాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆదవేదన వ్యక్తం చేశారు.నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వకుండా ఆన్లైన్ వర్క్ చేయమని ప్రభుత్వాం నుండి వత్తడి వస్తుందని ఈ ఒత్తిడి వలన అధికారులతో సహా అంగన్వాడీ కార్యకర్తలు ఫోన్లు పని చేయకపోవడం వలన ఆన్లైన్ వర్క్ చేయలేకపోతున్నారని నాణ్యమైన ఫైవ్ జి ఫోన్లు అందించి యాప్ల తగ్గించి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలు వేతనాలు నెల నెల వేయకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు అంగన్వాడి కార్యకర్తలకు ఆయాలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఎన్నికల ముందు అంగన్వాడీలకు 18000/ వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టారో దానిని అమలు చేయాలని అన్నారు.బి ఎల్ ఓ డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి న్యాయవాది గుగులోతు రాజారాం జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ ప్రాంతీయ గౌరవాధ్యక్షులు కోటా రామస్వామి అంగన్వాడి నాయకురాలు ఏ.స్వప్న రేకల సుమిత్ర దేవి వడ్లకొండ మంజుల కజ్జం హరిత సరస్వతి భాగ్యమ్మ స్వప్న ఒక స్వప్న మల్లమ్మ శోభ ప్రపుల రాణి కవిత చంద్రకళ ఉష విమల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని దాని సాధన కొరకై శ్రమించాలి.: హుజూర్నగర్ సిఐ చరమందరాజు.




నేరేడు చర్ల ఆగస్టు 2 ( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల స్పందన జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఒక నిర్ణీతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకై కృషి చేయాలని హుజూర్నగర్ సిఐ చరమందరాజు అన్నారు. శుక్రవారం స్పందన జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ యాంటీ డ్రగ్, ఫోక్సు నేరాలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐ చరమందరాజు మాట్లాడుతూ డ్రగ్స్ నివారణ కొరకు, నష్టాల పై అవగాహన కలగజేయడం కొరకు ప్రతి కళాశాలలో ఆంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మేధస్సు కలిగిన మానవుడు సెల్ఫోన్లకు బందీ అవుతున్నారని ఫలితంగా సెల్ఫోన్ల వాడకంతో సైబర్ క్రైమ్ నేరాలు చేయడానికి సులువుగా మారే అవకాశం ఉందని అన్నారు. యువత గంజాయి వాడకంతో విచక్షణ కోల్పోయి మానవ సంబంధాలు దెబ్బతీస్తున్నారని గంజాయి కి దూరంగా ఉండాలని కోరారు. మంచినీ చెడును తమందట తామే సొంతంగా గ్రహించాలని, లక్ష్యాన్ని సాధించుకునుటకు చాలా జాగ్రత్తగా నిగ్రహంతో ఉండాలని అన్నారు. ఇంటర్ విద్యాదశ కీలకమని విద్యార్థులు ఈ దశలో విద్యార్థులు జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు . ఫోన్లను పక్కనపెట్టి మానసిక ,శారీరక వికాసం కొరకు క్రీడ పోటీలలో పాల్గొనాలని స్నేహ సంబంధాలు మెరుగవుతాయని అన్నారు. రక్షణ పరమైన ఇబ్బందులు ఎదురైతే 100 కు డయల్ చేయాలని సైబర్ నేరాలు ఎదురైతే 1930 డయల్ చేసి సహాయం కోరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో%ూాంఱ% సైదులు, కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి , కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు, శ్రీనివాస చారి, లింగారెడ్డి ,ప్రభాకర్ , నగేష్, శ్రీను పోలీస్ సిబ్బంది విష్ణు పాల్గొన్నారు.

# అంగన్వాడీ దిర్శించర్ల ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు.

నేరేడుచర్ల, ఆగష్టు 2 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో శుక్రవారం నాడు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుచు, పుట్టిన వెంటనే అరగంటలోపు వీలైనంత తొందరగా ముర్రుపాలు బిడ్డలకు ఇప్పించాలని,ఇది బిడ్డకు మొదటి టీకా లాంటిదని,వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుందని,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,.24 నెలల వరకు అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించవచ్చుని .పాలిచ్చే విధానము ఎలా ఇవ్వాలి ఎన్నిసార్లు ఇవ్వాలి, పాలు లేని బాలింతలకి మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తిన్నట్లయితే పాలు ఎక్కువగా వస్తాయని ,బిడ్డకి పోత పాలు గాని డబ్బా పాలు గాని ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని . ఇచ్చినట్లయితే పిల్లలకు నీళ్ల విరేచనాలు, నిమోనియా తరచూ వ్యాధులు కు గురవుతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎలిజిబెత్ ,వెంకటరమణ చంద్రకళ

ఏ ఎన్ ఎం జానమ్మ, స్వరూప ఆశాలు మాధవి రాజశ్రీ గర్భవతి బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## పెన్ పహాడ్ తాసిల్దారుగా లాలు నాయక్



పెన్ పహాడ్ ఆగస్టు 2 నిజం చెబుతాం:

పెన్ పహాడ్ తాసిల్దారుగా అదనపు బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ధారావత్ లాలు నాయక్ కు అదనపు బాధ్యతలు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినారు పెన్ పహాడ్ తాసిల్దారుగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ధారావత్ లాలు నాయక్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి భూ సమస్యలు ఎటువంటి సమస్యలైన పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

## చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకుని తూముల సురేష్ రావు పరామర్శ



పెన్ పహాడ్ మండలం ఆగస్టు 2 నిజం చెపుతాం:

మండల పరిధిలో అనాజీపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటనర్సు కాలికి గాయమై సూర్యాపేటలోని సాయిగణేష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండడంతో వారిని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు చికిత్స పొందుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకట నర్సు తొందరగా కోలుకోవాలని ఆయన అన్నారు.

## అంగన్వాడీ సెంటర్ లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం



గరిడేపల్లి ఆగస్టు 02 (నిజం చెపుతాం)

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కృషి విజ్ఞాన్ కేంద్ర, గడ్డిపల్లి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్. సుగంధి ఎర్రకుంట గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు తల్లి పాల యొక్క విశిష్టతను తెలియజేసి అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు త్రాగించడమే గాక, ఆరు నెలల వరకు తల్లిపాలు త్రాగించాలని ఆ తర్వాత అనుబంధ ఆహారం గా ఫోషకాహరం తినిపిస్తూ,రెండు సంవత్సరము వరకు బిడ్డకు పాలు ఇవ్వాలని, ఎలా ఇవ్వటం లో తల్లి బిడ్డల మమకారం పెరుగుతుందని, ప్రతి రోజు ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు వంటి సమతుల ఆహారం తీసుకోవాలని, మరియు చిరుధాన్యాలు అయిన రాగులు, జొన్నలు, సజ్జలు ఎక్కువగా ఉపయోగించాలని వీటిల్లో పిండిపదార్థాలు తో పాటు అధిక మొత్తంలో మాంసకృత్తులు, పీచు, విటమిన్లు, ఖనిజ పదార్థాలు ఉంటాని , ఇవి తల్లికి బిడ్డ ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమములో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు గ్రామం లో తల్లి పాల వారోత్సవాల ర్యాలీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు బషీర, అనిత, సునీత, సాయమ్మ, ఎ.ఎన్ ఎం శకుంతల, ఆశా వర్కర్ లక్ష్మి, గ్రామ పెద్దలు, తల్లులు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న కార్యదర్శికి సన్మానం నూతన కార్యదర్శి కి స్వాగతం



పెన్ పహాడ్ ఆగస్టు 2 నిజం చెబుతాం:

బదిలీపై వెళ్తున్న భక్తాలపురం నుండి ధర్మపురము గ్రామపంచాయతీ కార్యదర్శి గా వెళుతున్న మున్నీరును, నూతన కార్యదర్శిగా భక్తాలపురం విచ్చేస్తున్న శివ ను గ్రామపంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా మునీర్ మాట్లాడుతూ 6 సంవత్సరములుగా గ్రామ పెద్దల సహకారంతో అధికారుల సహాయంతో ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అభివృద్ధి పదంలో నడిపించిన అన్ని ఆయన అన్నారు కార్యక్రమంలో నెమ్మాది మురళి, గౌని వెంకన్న, నెమ్మాది లింగయ్య, ముత్తు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ కాంగ్రెస్ నాయకు లు లక్ష్మణ బాబుకు తూముల భుజంగరావు నివాళి



పెన్ పహాడ్ మండలం ఆగస్టు 2 నిజం చెబుతాం:

పెన్ పహాడ్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేశగాని లక్ష్మణబాబు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు,పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్టికేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నమనేని కోటేశ్వరరావు, దొంగరి వెంకటేశ్వర్లు, పెద్ద పోలు సునీల్, శివ నాయక్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి.



జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగయ్య .

నేరేడుచర్ల ఆగస్టు 2 (నిజం చెపుతాం న్యూస్):

ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా ఉద్యాన శాఖ అధికారి టి నాగయ్య అన్నారు మండల పరిధిలో నీ దాచారం గ్రామం లో గార్లపాటి గోవిందా రెడ్డి 10 ఎకరాలలో

నూతనంగా సాగు చేస్తున్నటువంటి ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంను అయన ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు..ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందనీ

నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్నఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారిని అనిత మండల వ్యవసాయ అధికారి జావీద్,ఏ ఈ ఓ స్నేహ గౌడ్ పతంజలి ఆయిల్ పామ్ మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ సాయి కుమార్,క్షేత్ర సహాయకులు సురేష్ రైతు గోవిందా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల పోరాటం ఫలించింది





నిజాం ఆగస్ట్ 2 అనంతపురం టూఎన్ రిపోర్టర్ నాగేంద్ర

ఎస్సీ వర్గీకరణ పై ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎం.ఎస్.రాజు హర్షం

జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్ ఎమ్మెస్ రాజు

అనంతరం ఆర్.అండ్.బి లో మీడియా సమావేశం

ఎస్సీ వర్గీకరణలో మందకృష్ణ మాదిగ పోరాటం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

చంద్రబాబు ఆరోజు వేసిన మార్గమే నేడు వర్గీకరణకు దోహద పడింది.. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మాదిగ సామాజిక వర్గంలో ప్రతి ఒక్కరికీ ఇప్పుడు న్యాయం జరుగుతుంది

లక్షలాది మంది మాదిగలకు, 59 ఉప కులాలకు మేలు జరగబోతుంది

మోదీ ప్రభుత్వం గతంలో వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది

చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు నిర్ణయం తీసుకున్నారు

సుప్రీం నిర్ణయాన్ని మా ప్రభుత్వం త్వరలోనే అమలు చేయబోతోంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ఈ సంతోషమైన సందర్భంలో ప్రతి మాదిగకు మా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు

## తహసీల్దార్లు సమర్ధవంతమైన సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్




పార్వతీపురం, ఆగస్టు 2 : మండలాల్లో సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తహసీల్దార్లను ఆదేశించారు. తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సమావేశం జరిగింది. రెవెన్యూ అంశాల పట్ల సానుకూలంగా స్పందించి మంచి పరిష్కారం చేయాలని ఆయన స్పష్టం చేశారు. రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే సమస్యలు మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. సమస్యలపై ముఖ్యంగా భూసమస్యల పట్ల క్షుణ్ణంగా విచారణ చేయాలని ఆయన ఆదేశించారు. మండలాల్లో సంభవించే విపత్తులు, ఇతర సమస్యలను ముందుగా గుర్తించే విధంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. గ్రామ స్థాయి సమాచారం పక్కాగా కలిగి ఉండాలని ఆయన ఆదేశించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్, భూ సేకరణ, గృహ నిర్మాణం, తదితర అంశాలపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పారిశ్రామిక తదితర అవసరాలకు జిల్లాలో లాండ్ బ్యాంక్ అవసరమని, అందుకు అవసరమగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి వెంకట రమణ, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి.



భక్తులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయండి.

ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

ఆదోనిఆగస్టు02(నిజం చెబుతాం)శ్రావణమాస ఉత్సవాలకు భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో 2024 శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా భక్తులకు వివిధ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...ఆగస్టు 05 నుండి సెప్టెంబర్ 03 వరకు జరిగే శ్రావణమాస ఉత్సవాలకు ఊరుకుంద ఈరన్న స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్, పార్కింగ్, బారికేడ్లు, బస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవ సమయంలో ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతతో పాటు బారికేడ్లు, సిసి ఫుటేజ్ కెమెరా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ఉత్సవాలను విజయవంతంగా చేయాలని అధికారులకు సూచించారు.

## ప్రైవేటు పాఠశాలల్లో మరుగుదొడ్లను తనిఖీ చేయండి



పార్వతీపురం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు యూరినల్ ఇన్ఫెక్షన్ కు గురవుతున్నారు

ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు, అధిక ధరలను నియంత్రించండి

ఆయా పాఠశాలలో ఫీజుల ధరల పట్టీ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టండి

డీ ఈ ఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ని కోరిన "ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" జిల్లా కన్వీనర్ వంగల దాలి నాయుడు

పార్వతీపురం ఆగస్టు 2, (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో మరుగుదొడ్లను తనిఖీ చేయాలని "ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనర్ వంగల దాలి నాయుడు కోరారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ పి. దామోదర రావును కలిసి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మరుగుదొడ్లు నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇటీవల పలువురు విద్యార్థులు యూరినల్ ఇన్ఫెక్షన్ కు గురైనట్లు విద్యార్థులు తల్లిదండ్రులు తమకు ఫిర్యాదు చేశారన్నారు. యూరినల్ ఇన్ఫెక్షన్ గురైన విద్యార్థుల మెడికల్ రిపోర్టులు కూడా తమకు అందజేశారు అన్నారు. ఈ విషయమై విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే సరైన సమాధానము లేదని వారు ఆవేదన చెందారన్నారు. కనీసం తల్లిదండ్రులని మరుగుదొడ్లు చూసేందుకు కూడా ఆనందించట్లేదని తమకు తెలిపారన్నారు. తక్షణమే ఉన్నత స్థాయి విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాల మరుగుదొడ్లను తనిఖీ చేసి ఆ తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్నారు. విద్యార్థుల హక్కులకు భంగం కలిగిస్తూ వారి తల్లిదండ్రుల పట్ల పాఠశాల సిబ్బంది ప్రవర్తించిన తీరుపై దర్యాప్తు చేయాలన్నారు. తక్షణమే పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలలో మరుగుదొడ్లు నిర్వహణ ఏర్పాట్లపై తనిఖీ చేయాలన్నారు. అలాగే జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే పుస్తకాలు యూనిఫామ్ తదితరువాటి ధరలు కూడా అధికంగా వసూలు చేస్తున్నట్లు తమకు తెలిసిందన్నారు. కాబట్టి వాటిపై కూడా తక్షణమే తనిఖీలు చేపట్టాలన్నారు. అలాగే ఆయా పాఠశాలల్లో ఫీజులు వివరాలు వస్తువుల ధరల వివరాలతో కూడిన ధరలు పట్టిలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏ డి కి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఏడీ దామోదర రావు మాట్లాడుతూ తక్షణమే డిప్యూటీ డీఈఓ ను ఇన్స్పెక్షన్ కు పంపిస్తామని హామీ ఇచ్చారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## అర్హుల అందరికీ త్వరలోనే కొత్త రేషన్ కార్డులు - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**- రేషన్ కార్డుల జారీకి క్యాబినెట్ ఆమోదం తెలిపిన మంత్రులు.**

కల్వకుర్తి ఆగస్ట్ 02 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న ఈ నేపథ్యంలో గురువారం నా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రంలోని అర్హులు అయినా ఉత్త రేషన్ కార్డు అమలు చేయాలని నిర్ణయించడం జరిగినది. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డు లేక నిరుపేదలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.గురువారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో రేషన్ కార్డుల పంపిణీకి వెంటనే చర్యలు చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు.నిరుపేద కుటుంబాలకు అతి కీలకంగా ఉపయోగపడే రేషన్ కార్డు లు లేక చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి త్వరలోనే రేషన్ కార్డులు అందుతాయని ఆయన సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలుపరుస్తుందని ఎవరు ఎక్కడ కూడా నిరుత్సాహానికి గురి కాకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని ఆయన వివరించారు.అన్నదాతల నడ్డి విరిచేందుకు గత పాలకులు ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు భూమాత గా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. ఇక పై అన్నదాతల భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించు కోవచ్చునని ఆయన సూచించారు.

## ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సహాయం



కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 02 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండల కేంద్రంలో నరేష్ తండ్రి పేరు పాండయ్య ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా స్లాబ్ కొరకు స్టీల్ సిమెంట్ ఇవ్వడం జరిగింది. నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా స్టీల్ సిమెంట్, ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, సింగల్ విండో డైరెక్టర్ శేఖర్,సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య,వార్డ్ మెంబర్ మాజీ నూకం కోటేశ్వర్, వెంకటేష్ నరసింహ రవికుమార్, నరసింహ, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమిలో ఆకస్మికంగా తనిఖీలు



**- ఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి**

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 02(నిజం చెపుతాం):- నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో మాయికోడ్,రాణపూర్ ,రాణపూర్ తాండ,తూమ్మూర్,బోరంచ తో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం స్థానిక సిఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది తో కలిసి పలు పత్తి, సోయా, పలు రకాల పంట చేనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.అనంతరం నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకూ ముఖ్య గమనిక ఎవరైనా గ్రామంలో గంజాయి సాగు చేసిన రవాణా చేస్తున్న పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందని మరియు కొత్త చట్టం ప్రకారం ఆస్తులను కూడా గవర్నమెంట్ అటాచ్ చేస్తుంది అని పేర్కొన్నారు.అనంతరం ఎవరైనా పట్టుబడితే వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి పథకాలకు అర్హతలు కారు అని తెలిపారు.ఎవరన్నా సాగు చేసిన పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడును అని సూచించారు.

## ముందస్తు అరెస్టులు సమంజసం కాదు




**- మండల సర్పంచుల సంఘం అధ్యక్ష కార్యదర్శిలు గౌతమి శివరాంరెడ్డి, రమేష్ యాదవ్**

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ఆగస్టు 02వనపర్తి జిల్లా నియోజకవర్గం రేవల్లి మండల గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన పనులు , సొంత డబ్బులతో పూర్తి చేసిన సర్పంచుల పాలన సమయం ముగిసినప్పటికీ పెండింగ్ బిల్లులు చెల్లించడం కాకుండా కాలయాపన చేస్తూంటే అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటే సమస్యలపై శాంతి యుతంగా రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు అసెంబ్లీ దగ్గర నిరసన కొరకు వెళుతున్న వివిధ గ్రామాల సర్పంచులు వెళ్తున్న సందర్భంలో అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు అవేదన చెందారు. గతంలో ఇదే సియం మరియు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి మొసలి కన్నీరు కార్చి ఇప్పుడేమో చెప్పేదేమో మాది ప్రజా పాలన చేసేదేమో ముందస్తు అరెస్టులు అని విమర్శిస్తున్నారు.ఈకార్యక్రమంలో రేవల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు గౌతమి శివరాంరెడ్డి కార్యదర్శి రమేష్ యాదవ్ మండల నాయకులు శానయిపల్లి సర్పంచ్ లక్ష్మి,గోల్లపల్లి సర్పంచ్ సునీల్,గౌరుదేవిపల్లి సర్పంచ్ తిరుపతి, కోంకలపల్లి సర్పంచ్ జగదీష్ నాయిడ్, బండరాయి పాకుల సర్పంచ్ నారాయణలను రేవల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలిస్ స్టేషన్ కు తరలించినటను వారు ఖండించారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యావాదాలు - బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ రాజశేఖర్ మాయని



కల్వకుర్తి మండలం మార్చల ఆగస్ట్ 02 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): కల్వకుర్తి మండలం పరిధిలోని మార్చల గ్రామంలో ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి హర్షం వ్యక్తం చేశారు. అణగారిన వర్గలకోసం దశాబ్దలుగా మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటన్ని గుర్తించి భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ గడ్డ పై మాటిచ్చి న్యాయ నిపుణులతో చర్చించి దేశ సర్వోన్నత్త న్యాయస్థానం ద్వార ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రావడంలో కీలకభూమిక పోషించి మాట నిలబెట్టుకున్న మోదీ,బీజేపీ ప్రభుత్వం చొరవతో ఎస్సీల 30 ఏళ్ల కల సాకారం మార్చల గ్రామంలో గ్రామంలో నరేంద్ర మోడీ, ఎం.ఆర్. పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ లకు బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కో - కన్వీనర్ రాజశేఖర్ మాయని, కల్వకుర్తి శ్రీశైలం, శ్రీకాంత్ ముదిరాజ్ , రామకృష్ణారెడ్డి, బాల మల్లయ్య ,ప్రశాంత్ ,పరమేష్, లక్ష్మయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలి





**- సర్పంచుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

కల్వకుర్తి కడ్తాల్ ఆగస్ట్ 02 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12769 గ్రామ పంచాయతీలలో ఐదు సంవత్సరాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయం ముందు తాజా మాజీ సర్పంచుల నిరసన దీక్షకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరవుతున్న సందర్భంలో సర్పంచులను ఎక్కడికక్కడ అక్రమ అరెస్టు చేయడాన్ని రాష్ట్ర సర్పంచుల సంఘం తీవ్రంగా ఖండించింది. గత ప్రభుత్వం ఒత్తిడి మేరకు సర్పంచులు అప్పులు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 కోట్ల రూపాయలు బిల్లులు పెండింగులో ఉన్నాయని,బిల్లులు అందక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని సంఘం అధ్యక్షులు తెలిపారు.గత ప్రభుత్వం అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న ఇంకా బిల్లులు చెల్లించకపోవడం తాజా మాజీ సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. గాందేయ మార్గంలో సచివాలయం ముందు చేయతలపెట్టిన నిరసన దీక్షకు పోలీసులు అడుగడుగున అడ్డుతగిలి అక్రమ అరెస్టులు చేయడం సరికాదని,అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు.ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వీ యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్,ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వివిధ జిల్లాల, మండలాల సర్పంచుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## వెల్జాల్ సెక్టార్ లోని వెల్జాల్ అంగన్వాడి కేంద్రం నెం.2 లో తల్లి పాలు వారోత్సవాలలో పాల్గొన్న సూపర్వైజర్ తిరుమల




కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 02 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):ఆమనగల్ ప్రాజెక్ట్ వెల్జాల్ సెక్టార్ లోని వెల్జాల్ అంగన్వాడి కేంద్రం నెం.2లో తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించాము బిడ్డ పుట్టిన వెంబడేవచ్చే ముర్రు పాలు ను గంటలోపు త్రాగించాలి.అమ్మ పాలు అమృతం వంటివి బంగారం కంటే విలువైనవి ముర్రు పాలు తాగిన బిడ్డలో గుండె జబ్బులు క్యాన్సరు బిపి తీవ్ర శాసకోశ వ్యాధులు ఎలర్జీ వ్యాధులు ఎదుర్కొనే శక్తి ఎక్కువగా ఉంటుంది తల్లి పాలు సులభంగా జీర్ణం అవుతాయి. పిల్లలు చదువులో బాగా రాణిస్తారు తల్లి పాలు ఇవ్వడం వల్ల క్యాన్సరు లాంటి జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తిరుమల, అంగన్వాడి టీచర్స్ నశ్రీన్ బేగం, భూషణమ్మ, వసంత లక్ష్మి, ఏ.ఎన్.ఎం సుజాత,ఆయాలు, ఆశ వర్కర్ కవిత,తల్లులు,గర్భిణీలు, పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.

## కూలిపోయే పరిస్థితిలో ఉన్న వాటర్ ట్యాంక్ మరియు మాతా శిశు సంరక్షణ ఉపకేంద్రం బాగు చేయించగరు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 2, ( నిజం చెబుతాం):- నిజామాబాద్ లోని ఖానాపూర్ 1వ డివిజన్ లో ఉన్నటువంటి పల్లె దావకాన సబ్ సెంటర్ ను మరియు అదే 1వ డివిజన్ లో 90 వేల లీటర్లు నీటిని నిల్వ ఉంచి అక్కడి ప్రాంతానికి మొత్తానికి గత కొన్ని సంవత్సరాలుగా ఆ యొక్క డివిజన్ కి మొత్తానికి నీటి సదుపాయాన్ని వాటర్ ట్యాంక్ కూడా చాలా ఏళ్ల కింద కట్టినప్పటిది కావున ఇప్పుడు అది కూలిపోయే పరిస్థితిలో ఉన్నది. ఆ యొక్క ఖానాపూర్ 1వ డివిజన్ కు చాలా ఏళ్లుగా పల్లె దావఖన సబ్ సెంటర్ మరియు వాటర్ ట్యాంక్ ఎంతగానో 1వ డివిజన్ ఖానాపూర్ కి చాలా అవసరం చాలా అవడం వలన అవి మరమ్మత్తులు చేయక ఇవి ఇప్పుడు కూలడానికి సిద్ధంగా తయారయ్యాయి. ఈ యొక్క వాటర్ ట్యాంక్ పక్కన ఊరు మధ్యలో ఉండటం వలన చుట్టుపక్కన ఉన్న ప్రజలు ఇది ఎప్పుడు కులపోతుందోనని భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఖానాపూర్ 1వ డివిజన్ కు చెందిన గ్రామ ప్రజలు ఇప్పుడు తక్షణమే ఈ రెండిటి యొక్క మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ఖానాపూర్ 1వ డివిజన్ త్వరలో వీటి పట్ల చర్యలు తీసుకొని సంబంధిత సంబంధిత అధికారులను మరియు మున్సిపల్ అధికారులను విన్నవించుకుంటున్నారు. ఈ కార్యక్రమాల గురించి కోర్వా రాజేంద్రప్రసాద్, చిన్నప్పుడు నర్సారెడ్డి, పెద్దబ్బు సతీష్, వేముల వీరేందర్, మరియు 1వ డివిజన్ ప్రజలు వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## దంత వైద్యులకు విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించాలి - మణిదీప్




నిజాంబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02, (నిజం చెబుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి డి ఎస్ ఏ అధ్యక్షుడు బాలుసాని మణిదీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని దంత వైద్య విద్యార్థులకు స్కాలర్షిప్ రాక అనేక మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. డెంటల్ కాలేజ్ లో స్టైఫండ్ కూడా ఇవ్వడం లేదు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దంత వైద్యుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు

## సమాజ హితం కోసం సీసీ కెమెరాల అవసరం




**- ఊరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరబాబు.**

నిజం చెప్తాం ఆగస్ట్ 2(ఊరుకొండ )ఊర్కొండ మండలం సమాజ హితం కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని ఎసై వీరబాబు తెలిపారు. మండలంలోని ఊర్కొండపేట గ్రామస్తుల నుండి సీసీ కెమెరాల ఏర్పాటు నిమిత్తం సేకరించిన రూ.48,000 విరాళాలు ఎసై వీరబాబు సమక్షంలో సీసీ కెమెరా అమర్చే వ్యక్తికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎసై వీరబాబు మాట్లాడుతూ గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం విరాళాలు సేకరించి అందజేయడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అనేక లాభాలు ఉంటాయని శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దొంగతనాలు, దోపిడీలు అరికట్టడంలో సీసీ కెమెరాలు పాత్ర ప్రముఖంగా ఉంటుందని తెలియజేశారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం విరాళాలు సేకరించి ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, యువజన విభాగం మాజీ మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, నాయకులు వహీదొద్దిన్ ఉన్నారు.

## నిజామాబాద్ నగరంలో గంజాయి స్వాధీనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 02, (నిజం నిజామాబాద్ నగరంలోని నాలుగో టౌన్ పరిధిలో ఆర్టీసీ 2వ డిపో సమీపంలో శుక్రవారం తెల్లవారుజాము గస్తీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వ్యక్తి పోలీసులకు కనిపించాడు. తనిఖీ చేసి అతని వద్ద నుంచి 100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు



నిజాంబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 02, (నిజం చెబుతాం):-స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హెచ్చరించారు. ఆయా శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అధికారులకు శుక్రవారం వీడియో కరౌన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛదనం-పచ్చదనంపై సమీక్ష నిర్వహించారు

## రేవల్లి మండల పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న జమ్మి మల్లేష్ యాదవ్



(నిజాం న్యూస్) రేవల్లి మండలం జులై 30 రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులారా కార్యకర్తలరా యువజన కాంగ్రెస్ నాయకులారా మీ అందరికి నమస్కారాలు ఆగస్టు 5నుండి జరగబోయే యువజన కాంగ్రెస్ తెలంగాణ లో రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, మండల, యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు విత్ ఐ వై సి అనే ఆప్ ద్వారా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరగనున్నాయి యువకులు 18 సంవత్సరాలనుండి 35 సంవత్సరాల యువతీ, యువకులు నాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని రెండు చేతులు చాచి అడుగుతున్న.. ఆలోచించండి అవకాశం ఇవ్వండి. 'దేశ తల రాతను మార్చే ఏకైక శక్తి యువత' ఆ యువత పక్షాన మాట్లాడాటానికి కొట్లాడటానికి నేను ఎల్లప్పుడూ ముందు వరసలో వున్నాను ఇక ముందు కూడా వుంటానునా వెనుక ఉన్న వెయ్యి ఏనుగుల బలం మీరు,మీ అందరి మాటను నిలబెడుత మీరిచ్చే ఈ అవకాశన్ని కండ్లకు హద్దుకొని సంపూర్ణ న్యాయం చేసి ఆ పదవికే వణ్ణె తీసుకొస్తా అని మాటిస్తున్నానా దైర్యం మీరు నాకున్న ఆయుధం మీరు, మీరున్నారు నన్ను గెలిపిస్తరనే నమ్మకంతో భరోసాతో బరిలోకి దిగుతున్న

## తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు



నిజం న్యూస్ పెబ్బేరు మండలం ఆగస్ట్02 కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులకు మేమున్నాము భరోసానిస్తూ ఆర్థిక సాయం .. స్నేహితుల అంతిమ వీడ్కోలు యాత్ర .పెబ్బేరు పట్టణం ఒకటో వార్డులో నిన్న జరిగిన ప్రమాదంలో చేతికి అర్చన కొడుకును కోల్పోవడంతో ఆ కుటుంబం నిరాశ నిశ్రుహాలకు కోల్పోవడంతో ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇస్తూ వారి వంతుగా ఐదు వేల రూపాయలు సహాయం ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ గారు అలాగే ఆ యువకుడు అన్ని వర్గాల వారితో స్నేహంగా ఉండడం వలన అతని స్నేహ బృందం వారి సొంత ఖర్చులతో అంతిమయాత్ర ఘనంగా కన్నీటి తో వీడ్కోలు పలికారు.

## వికలాంగులకు 6000 రూపాయలు కొత్త పెన్షన్ తక్షణమే ఇవ్వాలి



- వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా.
- వికలాంగుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేత.

కురవి,నిజంచెపుతాం,జూలై, 02:రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వికలాంగులకు పెన్షన్ పెంచుతమన్న 6000 రూపాయలు తక్షణమే ఇవ్వాలని,వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కురవి మండలంలోని ఎంపీడీవో కి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వికలాంగుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో గెలిచిన వెంటనే ఆరువేల రూపాయలు పెంచుతామని చెప్పి ఎనిమిది నెలలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన వాగ్దానం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు.దరఖాస్తు చేసుకొని వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు మరుగుజ్జులు గీతా కార్మికులు అందరికీ దరఖాస్తు పెట్టుకునే విధంగా ఆన్లైన్లో వెబ్సైటు ఓపెన్ చేసి కొత్తగా పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్నటువంటి వికలాంగుల కుటుంబాలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని,వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కందిపాటి ఉమేష్,బత్తిని వెంకన్న, ముత్తినేని సీతారామయ్య,ఎల్లావుల ఉపేందర్, తక్కినపల్లి ఉప్పలమ్మ,ఉప్పలమ్మ,వెంకన్న,లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఐక్యత కొరకు కృషి చేయాలి



గార్ల,ఆగస్టు02, నిజం న్యూస్:- గార్ల మండలంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు మండలంలోని ప్రముఖులైన కాంగ్రెస్ నాయకులు అనేక దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న నాయకులు ఈ రోజున గార్ల ఏ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నాడు సమావేశం జరిగినది. ఈ సమావేశంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ సమావేశ ఉద్దేశాలను వివరిస్తూ, గార్ల మండలంలో ఒక వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో అధికారం ఉన్నదని, అధికార కాంగ్రెస్ పార్టీనీ, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పేరు చెప్పుకొని మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుపుకొని పోకుండా ఏక వ్యక్తిగా ఏకపక్షంగా పరిపాలన చేస్తు, మండలంలోని అధికారులతో, ఏకపక్షంగా వ్యవహరిస్తూ అనేకమంది కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను అభిమానులను పార్టీ కోసం కృషి చేసిన ఇతర మిత్ర పక్ష పార్టీల నాయకులను అవమానాలు, ఇబ్బందులకు అనేక విధాలుగా గురి చేస్తున్నారు. ఈ విషయాన్ని అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య గారి, దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది. ఈ విషయం పై కూడా స్థానిక పంచాయతీ ఎంపీటీసీ జెడ్పీటీసీ, స్థానిక ఎన్నికలు వస్తున్నందున మరల మండలంలోని చాలామంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ కొరకు కృషి చేసే వారందరూ, మరల సమావేశమై, పార్టీలో అనైక్యతకు గురవుతున్న కాంగ్రెస్, కొంతమంది తెలిపారు. ఇలా అనేకసార్లు ఈ విషయంపై కావాలని కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే ని అవమానపరిచారని, అపోహలు, వార్త కథనాలు, దుష్ప్రచారం మాలాంటి వారిపై చేస్తున్నారు. అందులో వాస్తవం లేదు. అనేకసార్లు ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకులు పార్టీ ఐక్యత కొరకు కృషి చేయాలని కావున స్థానిక ఇల్లెందు ఎమ్మెల్యే వెంటనే సమావేశం గార్ల మండలంలో ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల సమస్యలను అర్థం చేసుకొని ఐక్యతగా పనిచేసేటట్లు కృషి చేస్తారని ఆశిస్తున్నామని పాల్గొన్న నాయకులు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సూరపు రెడ్డి వెంకట్ రెడ్డి, రావురి వెంకటరామయ్య, జరుపుల బీముడు, గుండా వెంకట్ రెడ్డి, కొనకంచి రామకృష్ణ, ఆళ్ల సాంబశివరావు, శంషాద్ బేగం, భానోత్ అర్జున్, కొనతం సత్యనారాయణరెడ్డి, గోదా మోహన్ రెడ్డి, బానోతు రాంజీ, పృథ్వీ, రాజ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పూర్తిస్థాయి అనుమతులు మంజూరు






**- ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 2(నిజం న్యూస్ )తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి ,మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు కి ఆనాటి కలెక్టర్, అధికారులకు మరియు భూమి ఇచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేసిన నర్సపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి మెడికల్ కళాశాల వద్ద భాణాసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ దాస్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ , బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్ లో నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు



రామగుండం ఆగస్టు 2, నిజం న్యూస్. గత 07 నెలల కాలంలో కన్విక్షన్ శాతం పెరిగింది.04 గురు నిందితులకు జీవితకాలం శిక్ష పడింది. పోలీస్ కమీషనర్ ఎం,శ్రీనివాస్ ఐపిఎస్రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ మరియు రామగుండము పోలీస్ స్టేషన్ లలో నమోదైన 03 కేసులలో 04 గురు నిందితులని కోర్ట్ ముందు ఆధారలు,సాక్షాలతో హాజరుపరచగా.. కోర్ట్ నిందితులకు జీవితకాల శిక్ష మరియు పదిహేను వందల రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది. అని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.ఐజి ఒక ప్రకటనలో తెలిపారు.గత 07 నెలల కాలంలో జైలు శిక్ష మరియు జరిమానా విదించబడిన కేసుల వివరాలు:గోదావరిఖని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో వరకట్న హత్య కేసు లో ప్రేమించి,కులాంతర వివాహం చేసుకొని అదనపు కట్నం కోసం వేధించి గృహిణి హత్య కు కారణమైన గోదావరిఖని హన్మన్ నగర్ కు చెందిన భర్త బిస్నా రాజు, అత్త బిస్నా దుర్గమ్మ ల కేసు విచారణ గురించి కొత్తకొండ శంకర్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ కోర్ట్ లో 28 మందిని సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు జిల్లా న్యాయ స్థాన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరఫున తన వాదనలు వినిపించగ సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందుతులపై నేరం రుజువు కావటం తో ఇరువురుకి జీవిత ఖైదు విధిస్తూ గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు.గోదావరిఖని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో నేరస్తుడు గుమ్మడి శ్రీకాంత్, తండ్రి పేరు లేట్. లక్ష్మణ్, హత్య, దొంగతనం నేరం చేసినట్లు రుజువైనందున నేరస్థునికి జీవిత ఖైదు జైలు శిక్ష మరియు రూ 1000./- జరిమానా విధించారు.రామగుండము పోలీస్ స్టేషన్ పరిది రామగుండం ముబారక్ నగర్ చెందిన వృద్ధురాలు సమ్మెట బాలమ్మ అదే కాలనీకి చెందిన నగునూరి నరేష్, సమ్మెట తిరుపతిపై పాత కక్షలను దృష్టిలో పెట్టుకొన్న 2019 మార్చి ఒకటో తేదీన సమ్మెట తిరుపతి తల్లి బాలమ్మను గొడ్డలితో నరికి చంపివేశాడు. తిరుపతి పిర్యాదు. మేరకు అప్పటి ఎస్సై దత్తాత్రి కేసు నమోదు చేసి, ఇన్స్పెక్టర్ స్వామి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణ గురించి కొత్తకొండ శంకర్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ కోర్ట్ లో 14 మందిని సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు జిల్లా న్యాయ స్థాన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరపున తన వాదనలు వినిపించగ సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందుతుడు నగునూరి నరేశ్ పై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు తోపాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.02 కేసులలో నలుగురు నిందితులకు 04 నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 4600 జరిమానా విధించడం జరిగింది. 05 కేసులలో ఐదుగురు నిందితులకు 03 సంవత్సరముల కారాగారా శిక్ష మరియు 11,200 రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది.01 కేసులో ఒక నిందితుడికి రెండు సంవత్సరాల కారాగార శిక్ష విధించడం జరిగింది.కేసులో 01 నిందితుడికి రెండు సంవత్సరాల లోపు కారాగారా శిక్ష మరియు 200 జరిమానా విధించడం జరిగింది. 13 కేసులలో 23 మంది నిందితులకు 01 సంవత్సరం కారాగార శిక్ష మరియు తొమ్మిది వేల ఒక వంద రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది.15 కేసులలో 23 మంది నిందితులకు సంవత్సరము లోపు కారాగార శిక్ష మరియు 3,400 రూపాయలు జరిమానా కూడా విధించడం జరిగింది.09 కేసులలో 19 మంది నిందితులకు 29,000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.మొత్తం 49 కేసులలో 80 మంది నిందితులకు జైలు శిక్షలు విదిస్తూ 59 వేల జరిమానా విధించడం జరిగిందిరామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఆరు నెలలుగా 8,208 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా.. కోర్టలో మందుబాబు లను హాజరు పరిచగా 1,652 కేసులో 1,652 మందికి 24,33,500 రూపాయల జరిమానా విధించడం జరిగింది. అదేవిధంగా 11 మందికి జైలు శిక్ష విధించడం జరిగింది.ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా పటిష్టంగా నూతన చట్టాలను ప్రభుత్వం రూపొందించిందని జులై 1వ తేదీ నుండి నూతన చట్టాల అమల్లోకి వచ్చినయి కావున ఎవరు కూడా నేరాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి శిక్షలకు అర్హులు కాకూడదని సత్ప్రవర్తనతో మెలగాలని సిపి కోరారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాలికి వదిలి కార్పొరేట్ విద్యా వ్యవస్థలు పెంచి పోషిస్తున్న రాష్ట్రం ప్రభుత్వం






నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 2(నిజం న్యూస్ ) హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లో ఏ ఐ ఎఫ్ డీ ఎస్ ( అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ) జాతీయ జనరల్ బాడీ సమావేశంలో ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్. జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ వరంగల్ జిల్లాలో ఉన్న విద్యా రంగ సమస్య రిపోర్టును ప్రవేశ పెట్టడం జరిగింది అనంతరం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యా రంగం లో అనేక సమస్యలతో నెలకొని ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో సంక్షేమ హాస్టల్ లో యూనివర్సిటీలలో గురుకులాలలో మోడల్ స్కూల్లో అనేక సమస్యలతో కొట్టుమిట్టులాడుతున్నాయని కనీస సౌకర్యాలు పక్క భవనాలు సరిపడా ఉపాధ్యాయులు ప్రొఫెసర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు జిల్లాల్లో ప్రభుత్వ విద్యాసంస్థలలో సమస్యలతో ఉన్నాయి గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరుద్యోగులు వేలాది రూపాయలు పెట్టి కోచింగ్ తీసుకొని ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అమ్మ ఆదర్శ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరుస్తామని కేవలం మాటల వరకే పరిమితం అయిందని ఎక్కడ అభివృద్ధి పరచలేదని అన్నారు. గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగడం కనీసం ప్లే గ్రౌండ్ లేక విద్యార్థులు ఫిట్నెస్ శారీరక వ్యాయామం కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు ప్రభుత్వ యూనివర్సిటీలలో అధిక నిధులు లేక అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి నీ నియమించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు రెగ్యులర్ ఎంఈఓ లు లేక ప్రభుత్వ విద్యా రంగం గాడిలో పడిందని అన్నారు. కార్పొరేట్ విద్యావ్యవస్థను పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలని అన్నారు మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి నుండి హాస్టల్ సౌకర్యం కల్పించాలని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యారంగానికి అందని ద్రాక్ష లాగా ప్రవేశపెట్టారని అన్నారు ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

## తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి, ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో తల్లిపాలతో తల్లులు, పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించాలని, ముఖ్యంగా బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే , వీలైనంత త్వరగాతల్లిపాలుప్రారంభించేలా చూడాలని ,బిడ్డ మొదటి ఆరునెలల వయసు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల తర్వాత అనుబంధ కుటుంబ ఆహారం అందించే విధానం అలవాటు చేయాలన్నారు. రెండేళ్ల వయసు వరకు, వీలైనంత ఎక్కువకాలం తల్లిపాలు ఇప్పించడం, సరైన పోషణ విధానం పాటించడంపై వివరించాలని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన, జిల్లా ఆరోగ్య వైద్యాధికారి అప్పయ్య, జిల్లా విద్యా శాఖాధికారి పాణిని, ఇతర జిల్లా అధికారులు, సీడిపిఓలు శిరీష , ప్రేమలత ముత్తమ్మ , సూపర్వైజర్లు, ప్రాజెక్ట్ స్థాయి కోఆర్డినేటర్లు వెంకట రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో స్కూల్ దశ నుండే, విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



రామగుండం ఆగస్టు 2, నిజం న్యూస్. తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులైన మహమ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్ లకు గ్రూప్ -1 ఉద్యోగాలు అందించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ధ,´ న్య వా దా ల ు తెలియజేయడంతో పాటు, గ్రామస్థాయిలో స్కూల్ దశ నుండే క్రీడల్లో రాణించే విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తేనే, రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శనలు ప్రదర్శించడంతో పాటు పతకాలు కూడా.. సాధించగలుగుతారని అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో పాటు, మంత్రివర్గాన్ని కోరిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సంబురాలు..




- గత 30 ఏళ్లుగా మాదిగలు ఎదురుచూస్తున్న కల నేడు సాకారమైంది.
- ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుతో హర్షం వ్యక్తం.
- అంబేద్కర్ విగ్రహానికి,మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం.
- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్.

కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 02:గత 30 ఏళ్లుగా మాదిగలు ఎదురుచూస్తున్న కల నేడు సాకారమైందాని,ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుతో సంతోషం వ్యక్తమవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ అన్నారు.ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేస్తూ,శుక్రవారం కురవి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 1994 జూలై 7 ప్రకాశం జిల్లా ఇందుమూడి గ్రామం నుండి ఎస్సీ వర్గీకరణ పోరాటం మొదలై నేటికీ అమలైన నైపద్యంలో సంబరాలు చేసుకుంటున్నామన్నారు.తదనంతరం కురవి ప్రైమరీ స్కూల్ చైర్మన్ కిన్నెర ఉపేందర్ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు,దళిత రత్న.ఉద్యమప్రారంభం నుండి నేటిదాకా ప్రతి సందర్భంలోనూ కీలకపాత్ర పోషిస్తున్న సంఘనాయకులు దైద భద్రయ్య,జిల్లా సీనియర్ నాయకులు కిన్నెర మల్లయ్య లకు ఘన సన్మానం చేశారు.,ఈ కార్యక్రమంలో కురవి హై స్కూల్ మాజీ చైర్మన్ మిరియాల లక్ష్మయ్య,మిరియాల రాజు,పేరం వీరస్వామి, కందిపాటి సోమయ్య,దైద వీరయ్య,వెంపటి ఉదయ్,ఓంగోరి ఐలయ్య,పాల్వాయి దిలీప్,దైద నాగరాజు,బొల్లం ఉప్పలయ్య,విజయ్,ఎడ్ల ఎలేందర్,బచ్చలి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను హర్షిస్తూ.. గోదావరిఖని పట్టణంలో బిజెపి సంబరాలు




రామగుండం ఆగస్టు 2, నిజం న్యూస్. గోదావరిఖని పట్టణంలోని ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ.. బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ మేరకు పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని పట్టణ చౌరస్తాలో.. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని భారతరత్న అంబేద్కర్ ప్రధాని, మోదీ ,కేంద్రమంత్రికిషన్ రెడ్డి ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో దేశవ్యాప్తంగా దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం దశాబ్దాల నుంచి చేస్తున్న పోరాటాలను గ్రహించి, ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకు వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. ఇప్పటికైనా దళితుల అభ్యున్నతికి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం చేయూత అందించాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో చిన్నారిపై అసభ్య ప్రవర్తన

**- ఆందోళనకు దిగిన తల్లిదండ్రులు,**
**- స్కూల్ ముందు ధర్నాకు దిగిన పలు పార్టీలు నాయకులు,**
**- అరెస్టు చేసిన ఉప్పల్ పోలీసులు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 2 ( నిజం న్యూస్) ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో రెండవ తరగతి చదువుతున్న చిన్నారిపై అసభ్యంగా ప్రవర్తించిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థి, ఆందోళన చెందిన తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది, తరగతి గదిలోనే చిన్నారిపై అసభ్యంగా ప్రవర్తించిన 9వ తరగతి విద్యార్థి, చిన్నారితో వికృత చేష్టలకి పాల్పడ్డ విద్యార్థి, మా పిల్లలకు రక్షణ లేదని విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన చేపట్టారు, ప్రిన్సిపల్ తో మాట్లాడాలని పోలీసులతో వాగ్వానికి దిగారు, ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు,

**ప్రిన్సిపల్ వివరణ,,,,,,**

మాకు ఈ విషయం తెలిగానే పాప తల్లిదండ్రులను అబ్బాయి తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడాము, ఇరువురి తల్లిదండ్రులు చర్చించుకుని పాఠశాల నుంచి వెళ్లిపోయారు అనంతరం అసభ్యకరంగా ప్రవర్తించిన విద్యార్థికి టిసి స్కూల్ నుంచి పంపించేశామని ప్రిన్సిపాల్ జోసెఫ్ తెలిపారు, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ముందు యూత్ కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు, వివిధ పార్టీల నాయకులు ధర్నాలకు దిగారు, ముందే ఇటి విషయాన్ని గ్రహించిన పోలీసులు పాఠశాల ముందు మోహరించారు బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు,

## చిన్నారి నయనశ్రీ వైద్యానికి అండగా నిలిచిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**- మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు:**
**- చిన్నారి తల్లి, మండల తహసిల్దార్ జాయింట్ ఖాతా ప్రారంభించి10లక్షల రూపాయల జమ:**







రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్2, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా, వీర్నపల్లి మండలం, గర్జనపల్లి గ్రామానికి చెందిన గజ్జెల దిలీప్ శ్యామల దంపతుల చిన్న కుమార్తె చిన్నారి నయన శ్రీ క్యాన్సర్ తో బాధ పడుతున్న నేపథ్యంలో ఆ చిన్నారి వైద్య చికిత్సకు సంపూర్ణ మద్దతు అందించేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ముందుకు వచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోని చిన్నారి ఇంటిని సందర్శించారు. చిన్నారికి వచ్చిన క్యాన్సర్ వ్యాధి, చికిత్స నిమిత్తం ఇప్పటికే తల్లిదండ్రులు 3 లక్షల రూపాయలను అప్పు చేసి ఖర్చు చేశారని కలెక్టర్ తెలుసుకున్నారు. చిన్నారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వీర్నపల్లి మండల తహసిల్దార్, చిన్నారి తల్లి పేరు మీద జాయింట్ బ్యాంకు ఖాతా ప్రారంభించిన వెంటనే అందులో వైద్య ఖర్చుల నిమిత్తం10 లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని అయన తెలిపారు. చిన్నారికి ఉన్న క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నయం చేసేందుకు మెరుగైన వైద్యం ఎక్కడ అందించాలనే అంశాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు . డీఎంహెచ్ఓ రిపోర్ట్ ప్రకారం చిన్నారి చికిత్స ప్రారంభించాలని, బ్యాంకులో జమ చేసిన నిధులు చికిత్స కోసం వినియోగించాలని, చిన్నారి చికిత్స కోసం అవసరమైతే మరిన్ని నిధులను కూడా అందించడానికి సిద్ధంగా ఉన్నామని, తల్లిదండ్రులు ఎటువంటి బెంగ అవసరం లేదని, చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం ఏ సమయంలో నైనా, ఎలాంటి సహాయం అవసరం ఉన్నా నేరుగా తనకు ఫోన్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ విప్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు అక్రమ్



వేములవాడ,ఆగస్టు 2,(నిజం చెపుతాం) వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు అక్రమ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ముస్లిం పట్టణ కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన మహమ్మద్ అక్రం హైదరాబాద్ లోని సీనన్న నివాసంలో మర్యాదగాపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అక్రమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న షాది ఖానా పనులను త్వరలో చేపట్టి నిరుపేద ముస్లిం కుటుంబాలకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు.ఖబరస్థాన్, ఈద్గాల కు సీసీ రోడ్డు నిర్మించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ముస్లింలకు చేరేలా చూస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టబోతున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు మొహమ్మద్ షకీల్, షేక్ ఇంతియాజ్, షేక్ ఆసిఫ్ లు ఉన్నారు.

## అనారోగ్యంతో మరణించిన ఆర్మ్డ్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కును అందించిన కమిషనర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 2,( నిజం న్యూస్ )రాచకొండ ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్ లో పనిచేస్తూ 2024 మార్చిలో అనారోగ్యంతో మరణించిన ఆర్మ్డ్ హెడ్ కానిస్టేబుల్ జి.రాజు భార్య తిరుపతమ్మకు శుక్రవారం నేరేడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ జి.సుధీర్ బాబు ఐపీఎస్ 7,99,685/- (ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై ఐదు రూపాయల) భద్రత చెక్కును అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రితో ముఖాముఖి కార్యక్రమానికి బయలుదేరిన ఉపాధ్యాయులు

**- జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ లిఅహ్మద్**

నిర్మల్ బ్యూరో ఆగస్టు 2 ( నిజం చెబుతాం ప్రతినిధి)రాష్ట్ర ముఖ్యమంత్రితో ముఖాముఖి కార్యక్రమానికి బయలుదేరిన ఉపాధ్యాయుల బృందాల బస్సులను శుక్రవారం ఉదయం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జెండా ఊపి ప్రారంభించారు . ఇటీవలి పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా నుంచి శుక్రవారం తెల్లవారుజామున 11 బస్సుల్లో మొత్తం 465 మంది ఉపాధ్యాయులు హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ బస్సులను అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు బస్సులవారీగా హాజరైన ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. ఉపాధ్యాయులంతా వారికి కేటాయించిన బస్సుల్లోనే వెళ్లాలని, త్రాగునీరు, అల్పాహారం, భోజనం వంటి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. బస్సులవారీగా ప్రయాణ వివరాలను నిర్దేశించిన యాప్ లో నమోదు చేయాలని, ప్రయాణ సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కాగా నిర్మల్ పట్టణం నుంచి ఏడు బస్సులు, బైంసా, ముధోల్ నుంచి మూడు బస్సులు, ఖానాపూర్ నుంచి ఒక బస్సులలో ఉపాధ్యాయులు ముఖాముఖి కార్యక్రమానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, జెడ్పీ సీఈవో గోవింద్, అసిస్టెంట్ డిపో మేనేజర్ (ట్రాఫిక్) రాజశేఖర్, ఫిజికల్ డైరెక్టర్లు, ఎంపీడీవోలు, లైజనింగ్ అధికారులు, ఉపాధ్యాయులు, భద్రతా పోలీస్ సిబ్బంది, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కన్నతండ్రి లేని నిరుపేద కుటుంబానికి చెందిన సంధ్య వివాహానికి తోబుట్టువుల్లా మనకు తోచిన సహకారం అందిద్దాం

**- మై వేములవాడచారిటబుల్ ట్రస్ట్**






వేములవాడ,ఆగస్టు 2,(నిజం చెవ్పుతాం)వేవుులవాడ భగవంతరావు నగరుకు చెందిన తండ్రిలేని కూతురు, తండ్రి 6 సంవత్స రాల క్రితమే మరణించడంతో కూలీపని చేసుకుని పొట్ట పోసుకునే కన్నతల్లి లక్ష్మి. ఈవిడకు ముగ్గురు అడపిల్లలే. ఇద్దరు అమ్మాయిల్ని ఎలాంటి కట్నం ఆశించకుండా పెళ్లి చేసుకున్న గొప్ప మనస్సు గల అల్లుళ్లు. ఈనెల 9వ.తేదీన జరుగబోయే నిరుపేద కుటుంబానికి చెందిన కోసిని సంధ్య వివాహానికి మనకు తోచిన సాయం వస్తురూపేణ కానీ ధన రూపేణ గాని అందించి అమ్మాయి పెళ్లికి తోబుట్టువుల్లా మనవంతు సహకారం అందిద్దాం వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలుద్దాం.పేదింటి అమ్మాయి పెళ్లికి సహకారం అందించే దాతలు తమ దాతృత్వం చాటుకోవాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ తరపున కోరుతూ, విరాళాల రూపంలో అందించే దాతలు ట్రస్ట్ ఫోన్ పే నం. 89855 88060 కు గాని గూగుల్ పే 92469 39388కు గాని అందించగలరని కోరుతున్నాము.

## అనారోగ్యంతో మరణించిన ... 

## చౌటుప్పల్ యాక్సిడెంట్ అనంతరం హైవేను ఊడ్చి, ట్రాఫిక్ ను వెంటనే సరిదిద్దిన పోలీసులకు కమిషనర్ అభినందన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 2,( నిజం న్యూస్ )రాచకొండ పరిధిలోని చౌటుప్పల్లో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో రెండు భారీ లారీలు ఢీకొనడంతో ట్రాఫిక్ జామ్ అయి, బీరు సీసాలు, ఉల్లిపాయలు రోడ్డుకు అడ్డంగా చెల్లాచెదురుగా పడ్డాయి. పోలీసులు వెంటనే స్పందించి, వాహనదారులకు, ఇతర వాహనాలకు ప్రమాదకరంగా మారిన బీరు సీసా గాజు ముక్కలను స్వయంగా తొలగించి రోడ్డు శుభ్రం చేయడం జరిగింది. ఘటన జరిగిన వెంటనే వేగంగా స్పందించి ట్రాఫిక్ ను పునరుద్ధరించడంలో సమర్థవంతంగా పని చేసినందుకు రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ గారు రాచకొండ కార్యాలయంలో సదరు పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఇన్స్పెక్టర్ ఎం.విజయ్ మోహన్, ఏఎస్ఐ కే. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్లు, ఎం.వెంకట్ రెడ్డి, %ూ౧%. వసియుద్దీన్ మరియు కానిస్టేబుల్లు డి.శంకర్, కె.విజయ్ కుమార్, డి.వీరభద్రయ్య, పి. శోభన్ లను అభినందించి రివార్డు ఇవ్వడం జరిగింది.

## సాంబాయిగూడెం అంగన్వాడి సెంటర్ -1 లో తల్లిపాల వారోత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ:,ఆగస్టు 2 (నిజం చెబుతాం):ు-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామానుజవరం సర్కిల్ సాంబయిగూడెం అంగన్వాడి సెంటర్ -1 లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం అంగన్వాడీ టీచర్ నక్కా రాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తదనంతరం అంగన్వాడి టీచర్ నక్కారాణి మాట్లాడుతూ ......ఆగస్టు ఒకటో తారీకు నుండి వారం రోజులపాటు శిశువులకు తల్లి ముర్రుపాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు.శిశువుకు మాంసకృత్తులు, కొవ్వులు, పిండి పదార్థాలు, ద్రవాలన్నీ తల్లి ముర్రుపాల ద్వారానే అందుతాయని మొదటి ఆరు నెలలు తల్లిపాలే బిడ్డకు అమృతాహారంగా ఉపయోగపడతయన్నారు.పుట్టిన ఒక గంటలోపు తల్లిపాలను అందించడం, మొదటి ఆరు నెలలు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వడం రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడం వలన ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయిన్నారు. పోషకాహార లోపానికి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన రక్షణ కవచాన్ని అందించడానికి, పిల్లలలో మెదడు అభివృద్ధిని పెంచడానికి ఏడాది వయస్సు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు తల్లిపాల పోషణ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పూజిత, అంగన్వాడి టీచర్ నక్కారాణి , పిల్లల తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

నిర్మల్ బ్యూరో ఆగస్టు 02( నిజం చెబుతాం ప్రతినిధి) క్రీడలతోనే శరీరానికి మానసిక ఉల్లాసం లభిస్తుందని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం ఉదయం మైదానంలో మార్నింగ్ వాకర్లతో కలిసి ఉదయపు నడకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకార్లతో మాట్లాడుతూ, మెరుగైన ఆరోగ్యానికి ఉదయపు నడక చాలా కీలకమని అన్నారు. ప్రజలంతా ఆరోగ్యకర, నాణ్యమైన జీవన విధానానికి ఉదయపు నడక, వ్యాయామాన్ని ప్రతి ఒక్కరూ జీవితాల్లో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. మైదానాన్ని ప్రజలు, విద్యార్థులు, యువకులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్లు కొన్ని సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మైదానంలో వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ను వారు కోరారు. అనంతరం స్టేడియంలో గల సదుపాయాలను, వ్యాయామ పరికరాలను ఆయన పరిశీలించారు.

## మాజీ గ్రంథాలయ చైర్మన్ మామిడి పుల్లారావు పుట్టినరోజు వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు




భద్రాచలం ఆగస్టు 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ మామిడి పుల్లారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, చింతాడి చిట్టిబాబు, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, చుక్క సుధాకర్, చాట్ల రవి, చింతాడి రామకృష్ణ, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, రవి, ఒగ్గే రమణ, జాని, గురజాల గోపి, మదారి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పీకే ఓసి వెహికల్ డ్రైవర్ మృతులు రామ్మోహన్ దంపతులకు అందించిన వైద్య సేవలపై విచారణ జరిపించాలి

- ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి. శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నె బాబూ రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పీకే ఓసి వెహికల్ డ్రైవర్ కారు అగ్ని ప్రమాద బాధిత కుటుంబం మృతులు పాలతేటి రామ్మోహన్, జ్యోత్స్న రాణి దంపతులకు హైదరాబాద్ లో కేర్ ఆసుపత్రిలో అందిన వైద్య సేవలపై విచారణ జరిపించాలని కోరుతూ మణుగూరు సామాజిక సేవకులు కర్నె బాబూ రావు శుక్రవారం నాడు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి, డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ మేరీ కుమారికి వినతి పతరాలు అందజేసినట్లు కర్నె బాబురావు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా పీకే ఓసి షా వెల్స్ అండ్ డ్రిల్స్ సెక్షన్ లో డ్రైవర్ గా పని చేస్తున్నటువంటి పాలతేటి రామ్మోహన్ అతని భార్య జ్యోత్స్న రాణి ప్రయాణిస్తున్న కారు కాలనీ రోడ్డులో అగ్ని ప్రమాదానికి గురి కావటం జరిగిందని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గాయాల పాలైన ఇరువురు క్షత గాత్రులను మణుగూరు సింగరేణి ఏరియా హాస్పిటల్ కి తరలించటం మెరుగైన వైద్యం కొరకు అక్కడి నుండి కొత్తగూడెం అనంతరం హుటాహుటిన అంబులెన్స్ లో హైదరాబాద్ కేర్ కార్పొరేట్ ప్రైవేట్ వైద్యశాలకు రిఫరల్ చేయటం జరిగిందని కానీ కార్పొరేట్ వైద్య సేవల్లో గొప్పలు చెప్పుకునే కేర్ ఆసుపత్రిలో ఈ అగ్ని ప్రమాద బాధిత దంపతుల పట్ల కేర్ తీసుకోలేదని ఐదు గంటల పాటు కాలిన గాయాలతో లబో దిబో అంటూ దంపతులు ఆసుపత్రి ఆవరణలోనే నిరీక్షించారని నరక యాతన అనుభవించారని వైద్యం జాప్యంతోటే రామ్మోహన్ మరియు అతని సతీమణి జ్యోత్స్న రాణి మృతి చెందారన్నది కుటుంబ సభ్యుల ఆరోపణ అదే నిజమైతే ఎంతటి ఖర్చైనా సింగరేణి ఉద్యోగులకు వైద్య సేవలో వెనుకాడేది లేదని ఎండి బలరాం ప్రకటించిన వారం రోజుల వ్యవధిలోనే ఈ సంఘటన జరగటం బాధాకరం,ఇలాంటి ప్రమాద సంఘటనలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన కేర్ ఆసుపత్రి యాజమాన్యం సింగరేణి ఉద్యోగుల వైద్యం పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహించిందో సింగరేణి ఎండి గా పూర్తిస్థాయి విచారణ జరిపించాలని , రామ్మోహన్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నట్లుగా కేర్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించుంటే తగు చర్యలు చేపట్టాలని కోరారు,అప్పుడు మాత్రమే రామ్మోహన్ దంపతుల ఆత్మలు శాంతిస్తాయన్నారు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సింగరేణి ఉద్యోగుల ప్రాణాలకు సింగరేణి వైద్య విభాగం మేమున్నాం అనే భరోసా ఇవ్వాలన్నారు లేదంటే యాజమాన్యం మాటలకు చేపించే వైద్య సేవలకు పొంతన ఉండదని కార్మిక కుటుంబాలు భావించే అవకాశం ఉందన్నారు,కరోనా సమయం లో సింగరేణి ఉద్యోగుల ఆరోగ్యం పట్ల బలరాం తీసు కున్న శ్రద్ధ ప్రశంసనీయమని అదే స్ఫూర్తితో ఉద్యోగుల వైద్య సేవల పట్ల వారు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరినట్లు తెలిపారు, రామ్మోహన్ కుటుంబ సభ్యులను మానవతా దృక్పథంతో ఎండి పరామర్శించాలని వారికి న్యాయం చేయాల్సిందిగా కూడా కోరుతున్నానన్నారు ఈ మేరకు యండికి,అందరూ డైరెక్టర్లకు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాత మేడంకి మెయిల్ ద్వార వినతి పత్రాన్ని పంపుతున్నట్లు కూడా కర్నె బాబురావు తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అదనపు ఎస్సై నాగ బిక్షం



భద్రాచలంఆగస్టు 2( నిజంచెబుతాం న్యూస్)ప్రతినిధిసాంబశివరావుభద్రాద్రికొత్తగూడెంజిల్లా:బూర్గంపాడు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అదనపు ఎస్సై నాగ బిక్షం అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఐటీసీ ఎంఎస్కే, ప్రథమ్ వృత్తి విద్యా శిక్షణ కేంద్రం నందు గురువారం బూర్గం పహాడ్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అదనపు ఎస్ఐ నాగబిక్షం మాట్లాడుతూమాదకద్రవ్యాల నివారణ, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే నష్టాలను, వీటి వలన వచ్చే అనర్థాలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. సరైన పత్రాలు, లైసెన్స్ లేకుండా ఎవరూ ఎటువంటి మోటారు వాహనాన్ని నడపడానికి అనుమతి లేదని చెప్పారు. పరిసరాల్లో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు గమనించినట్లయితే 100కు డయల్ చేయడం, లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలియజేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ సత్యం, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఐటీసీ ఎంఎస్కే ప్రథమ్ వొకేషనల్ సెంటర్ భద్రాచలం క్లస్టర్ హెడ్ నరేష్కుమార్, ఉపాధ్యాయులు, ఎలక్ట్రికల్ సెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఇల్లందు ఆగస్టు 2( నిజం న్యూస్)ఇల్లందు సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 13 వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ కడకంచి పద్మ అన్నారు సీజనల్ వ్యాధులపై శుక్రవారం 13వార్డు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు ఓ ఇంటి వద్ద కల్లాపి తొట్లో ఉన్న నీళ్లను చూసి స్వయంగా మున్సిపల్ కౌన్సిలర్ కాళి చేయించారు వర్షాకాలంలో నీటి నిల్వ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించారు.సందర్భంగా వారు మాట్లాడుతూవారానికోసారి ఇళ్లలో నిల్వ ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని వారు ప్రజలకు అవగాహన కల్పించారు అలాగే నిల్వ నీటి వల్లే డెంగు మలేరియా ఇతర వ్యాధులు వ్యాప్తి ప్రబలుతోందన్నారు ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల ప్రజలు అస్వస్థతకు గురై అవకాశం ఉందని ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొవలని అన్నారువర్షాకాలం నేపథ్యంలో పరిసరాలు పరిశుభ్రతతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమల వృద్ధి నివారణ చర్యలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారుకార్యక్రమంలోవార్డ్ స్పెషల్ ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది ఆర్ పి కృష్ణవేణి అంగన్వాడి టీచర్ నాగమణి మరియు సుజాత తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కూలి రేట్లు పెంపు కోసం పోరాడుదాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో పాండవుల బస్తీలో జరిగిన మీటింగ్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకీ నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచుతున్నారని సామాన్య ప్రజలు వ్యవసాయ కార్మికులు కొనలేని పరిస్థితి బతకలేని పరిస్థితి తినలేని పరిస్థితిని అన్నారు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వ్యవసాయ కూలీలకు కనీసం వేతనం 600 రూపాయలు రోజుకి ఇవ్వాలని అన్నారు అదేవిధంగా పెరుగుతున్న ధరలను నియంత్రించాలని రేషన్ షాపుల ద్వారా కేరళ వామపక్ష ప్రభుత్వం ఇస్తున్నట్టుగా 14 రకాల సరుకులు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ డబ్బులు ఉపాధి కార్మికులకి వెంటనే చెల్లించాలని కోరారుపేదల అందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఓకే దఫాలో మంజూరు చేయాలని అన్నారు భూమి అసలు లేని వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం సంవత్సరానికి 12000 ఇస్తానన్న మాట నిలబెట్టుకోవాలని మహిళలకు 2500 ఇస్తానన్న మాట అమలు చేయాలని కౌవులు రైతులకు 12,000 ఇస్తానన్నది అమలు చేయాలని,చేయాల్సిన అవసరం ఉందని పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా వ్యవసాయ కార్మికులకి 2016లో తీసుకొచ్చిన కనీసం వేతనం జీవోను ఇప్పటివరకు సవరించలేదు 2016 కనీసం వేతనాలు జీవోను వెంటనే సమీక్షించి పెరిగిన ధరలకు అనుకూలంగా కనీసం వేతనాలు నిర్ణయించాలి అని వృద్ధాప్ పించన్ 4000 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో ఉమా లలిత సాయికుమార్ సాంబయ్య పుట్టి కృష్ణ ఆదెమ్మ పుల్లయ్య రవణమ్మ వీర స్వామి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

# దంసలపూడి మల్లయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నవీన్ బాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబయ్య గూడెం గ్రామానికి చెందిన దంసలపూడి రామయ్య ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు వారి పార్థివ దేహానికి నివాళు లర్పించి వారి కుటుంబానికి 5000/- రూపాయలు దహన సంస్కారాల కొరకు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కుటుంబానికి ఎల్లవేళలా పెద్ద అన్నల తోడుంటానని నవీన్ బాబు మాటిచ్చారు.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రాలకే అధికారం

**- సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిన తీర్పులు లో.స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లులోకూడా ఏ,బి ,సి, డి ,ఏ బి, సి, డివర్గీకరణ చేపట్టాలి.**

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘంఅధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ. రాంబాబు చిటికెన. ముసలయ్య**



భద్రాచలం ఆగస్టు 2 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇస్తూ వర్గీకరణ చేపట్టొచ్చని తెలిపిన నేపథ్యంలో బీసీల స్థానిక సంస్థల రాజకీయ రిజర్వేషన్లు కూడా వర్గీకరణ చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.వెనుకబడిన కులాలలో కూడా అనేకయంబిసి కులాలు అత్యంత వెనుకబడి ఉన్నాయని నేటికీ 80,90కులాలు గ్రామ పంచాయతీ మెట్లు కూడా ఎక్కలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సర్పంచ్, ఎంపీటీసీ. జెడ్.పి.టి సి. ఎంపీపీ,జిల్లా పరిషత్ చైర్మన్లు మున్సిపల్ చైర్మన్/మేయర్లు/ కార్పొరేటర్లు/, కౌన్సిలర్లులలో వర్గీకరణ చేపట్టి బీసీ లో ఉన్నటువంటి అనేక అత్యంత వెనుకబడిన(ఎంబీసీ) తరగతులు వారు కడు పేదరికాలనీ అనుభవిస్తున్నారని వారిలో వందలాది కులాలవారు సామాజిక, ఆర్థిక,రాజకీయంగా అత్యంత వెనుకబడిఉన్నాయని అనేక కమిషన్లు తెలిపాయి. కావున స్థానిక సంస్థల బీసీరిజర్వేషన్ల ఫలాలు 5,6 కులాలకు ప్రస్తుతం అందుతుందని అన్ని తరగతులకు అందే విధంగా వర్గీకరణ చేయాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

# పాఠశాలలు సక్రమంగా నడిచే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**



భద్రాచలం ఆగస్టు 2 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం:గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల,వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యా బోధన పట్ల సంబంధిత ఏటీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు వారి పరిధిలోని పాఠశాలలనుప్రధానోపాధ్యాయులతో సమన్వయంగా ఉండి పాఠశాలలు సక్రమంగా నడిచే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు.శుక్ర వారం తనచాంబర్లోఏటీడీవోలు,పాఠశాలల ప్రత్యేక అధికారులతో పాఠశాలల పనితీరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పనితీరు బాగాలేదని, పిల్లలకు సరియైన పద్ధతిలో విద్యాబోధన జరగడం లేదని, కొన్ని పాఠశాలల్లో పిల్లల చేత పనులు చేస్తున్నారని, ప్రధానో పాధ్యాయుల అనుమతి లేకుండా పాఠశాలల విద్యార్థినిలు నుండి వెళ్లిపోవడం, పరిశుభ్రత పట్ల శ్రద్ధ తీసుకోవడం వంటి విషయాలు వెలుగులోకి వస్తున్నాయని, ఏ సమాచారం వచ్చినా ముందుగా డిడి ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా తన దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.ఉపాధ్యాయులకు బదిలీలు అవుతున్నాయని అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల విద్యాబోధనపై అశ్రద్ధ చూపుతున్నారని, వారు వెళ్లే వరకు తప్పనిసరిగా విద్యార్థిని, విద్యార్థులకు తప్పనిసరిగా విద్యాబోధన చేయాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.కొన్ని పాఠశాలల్లో పిల్లలకు గైడ్ల ద్వారా టెస్టులు నిర్వహిస్తున్నారని,స్వయంగా ఆకస్మికతనికి సమయంలో నా దృష్టికి వచ్చిందని, ఇకముందు గైడ్ల ద్వారా టెస్టుల నిర్మించే పద్ధతి మానుకోవాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు సరిపడా భోజనము అందడం లేదని,రాత్రిపూట మిగిలినవి కూడా పిల్లలకు సరఫరా చేస్తున్నారని,మెనూపై సంబంధిత డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు,ఏటీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఏటీడీవోలు,స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా వారానికి రెండు సార్లు అయినా మీకు సంబంధించిన పాఠశాలలను తనిఖీ చేయాలని, ఉదయం కానీ,సాయంత్రం కానీ ఆకస్మిక తనిఖీ చేసి,పిల్లల యొక్క మానసిక స్థితిగతులను తెలుసుకొని విద్యాబోధన ఎలా జరుగుతున్నది,పిల్లల చేత అడిగి తెలుసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య సమస్యలు, సబ్జెక్టుకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, సాయంత్రం పూట పిల్లలు యొక్క విద్యా బోధన సంబంధిత టీచర్లు వంతుల వారీగా నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎస్ సి ఆర్ పి లు వారి పరిధిలోని జిపిఎస్ పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఉండి, జిపిఎస్ నుండే విద్యాబోధన పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, దీనిపై సంబంధిత డీడీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ నిర్వహణ, ల్యాబ్ నిర్వహణ జరిగేలా చూడాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో పిల్లలు కూర్చొని భోజనం చేయడానికి డైనింగ్ హాల్స్ లేవని, డార్మెటరీ, డైనింగ్ హాల్, మంచినీరు బాలికల పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. మరల సమావేశానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఏటీడీవోలు స్పెషల్ ఆఫీసర్లు పాఠశాలలలో పర్యవేక్షణ నివేదికలు తీసుకొని రావాలని ఏ పాఠశాల నుంచి అయిన,ఎవరి ద్వారానైనా కంప్లైంట్ లు వస్తే సంబంధిత ఏటీడీవోలు,హెచ్ఎంలు,సబ్జెక్ట్ టీచర్లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ,ఏడి అగ్రికల్చర్ భాస్కర్,ఏసీఎంఓ రమణయ్య,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏటీడీ ఎం ల ం జహీరుద్దీన్,సత్యవతి,అశోక్,చంద్రమోహన్,రాధమ్మ,జి సి డి ఓ మంగతాయారు,జేడీఎం హరికృష్ణ మరియు డీఈలు,ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-10వ విడతలో 22 మంది బాలకార్మికులకు విముక్తి

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాచలం ఆగస్టు 2 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ విడుతలో జిల్లా వ్యాప్తంగా 22 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 22 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 20 మంది మగ పిల్లలు మరియు ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు.వీరిలో 20 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని,ఇద్దరిని బాలుర సంరక్షణా కేంద్రానికి తరలించడమైనదని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 20 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# గురుకుల పాఠశాలలో కాలేజీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి పి వై ఎల్




భద్రాచలం ఆగస్టు 2 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంచర్ల రూట్లో ఉన్న గురుకుల పాఠశాలలో కాలేజీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం కాలేజీలో సిబ్బంది లేకపోవడం పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి ఈ సందర్భంగా పివైఎల్.జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ మాట్లాడుతూభద్రాచలం పట్టణంలో ఉన్న చర్ల రోడ్డు నందు గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూప్ చదువుతున్న కట్టం ఆశ్రిత, తల్లి గోపమ్మ. కొత్త మరేడుబాక గ్రామం, దుమ్ముగూడెం మండలం అనే విద్యార్థి ఆత్మహత్యాయత్నం. ఆత్మహత్యాయత్నాన్ని గల వివరాలు.నాతోటి సెకెండ్ ఇయర్ సీఈవో విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అసలు మీకు ఇక్కడ సీటు ఇచ్చింది ఎవరు, మీ లాంటివారు ఇక్కడ చదువు కోకూడదు అని మాట్లాడుతూ భోజనం దగ్గర, స్నానాలు చేస్తున్న దగ్గర, నీళ్లు పట్టుకునే దగ్గర మమ్మల్ని బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఇది నా ఒక్కదానికే కాదు నాతో పాటు చదువుతున్న జూనియర్స్ కూడా ఇదే పరిస్థితి వాళ్ళు ఎవరు కూడా చెప్పు కోలేకపోతున్నారు.ఈ విద్యా సంస్థల్లో ఇలా జరుగుతుందంటే ఎవరు కూడా నమ్మరుఅందుకోసమే మిగతా విద్యార్థులు ఎవరు కూడా చెప్పుకోలేక లోలోపల కుమిలి పోతున్నారు.తల్లిదండ్రులు చెప్పినా మీరు చదువుకోలేక ఈ విధంగా మాట్లాడుతున్నారని అనుకుంటారు.ఈ విషయం మా అమ్మకి చెప్పిన పట్టించుకోలేదు. సీనియర్స్ చేస్తున్న అరాచకాలు వలన తట్టుకోలేక నేను ఆత్మహత్య చేసుకుందామనినిర్ణయించుకున్నాను అని ఆశ్రిత చెప్పిన మాటలు. మీ అమ్మాయికి జ్వరం వచ్చింది హాస్పటల్లో జాయిన్ చేశామని పేరెంట్స్ కి ఫోన్ చేసి చెప్పారు అసలు విషయం చెప్పకుండా ఇట్టి విషయాన్ని దాచిపెట్టడానికి ప్రిన్సిపల్ ప్రయత్నం చేస్తున్నారని. ప్రిన్సిపల్ వాళ్ళ అమ్మ తిట్టడం వల్ల చనిపోదామని నిర్ణయించుకుందని ఆర్సిఓకి సమాచారం ఇచ్చారు. ఈ అమ్మాయి కస్తుఫా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకుంది ఇక్కడ బైపిసి గ్రూప్ తీసుకొని చదువు నచ్చక ఇక్కడ ఉండలేక ఈ ప్రయత్నం చేసిందని ప్రిన్సిపల్ చెప్పుకొచ్చారు.దీనిని పూర్తిస్థాయిలో కథ అల్లుకొని తల్లిదండ్రులపై నెట్టేసి తప్పించుకుందామని ప్రిన్సిపల్ ప్రయత్నం చేస్తుంది అని నాయకులు ఆరోపిస్తున్నారు. అలాగే స్థానికంగా ఉన్న ఆర్సిఓ హాస్పటల్కి హడావుడిగా వచ్చి పైపై నా సమాచారం తీసుకొని వెళ్ళిపోయినా ఆర్సిఓపై తగిలి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. తన తోటి విద్యార్థులు చూసి చెప్పడంతో చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై పీ, కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి తనని ఇబ్బంది పెట్టిన సీఈఓ విద్యార్థులపై, ప్రిన్సిపల్, ఆర్ సి ఓ పై తగిన చర్యలు తీసుకోవాలని లేనియెడల విద్యాసంస్థల ముందు బైఠాయించి జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఓఎల్ మండల నాయకులు కారం సురేష్ శ్యాంసుందర్ తోట మల్ల సతీష్ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



బోనకల్ , ఆగస్టు 2 నిజం చెపుతా%శీ%1 సెక్టార్ నందు బోనకల్ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంగన్వాడి కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ తల్లిపాలు వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలని, డబ్బా పాలు ,పోత పాలు పట్టించడం వలన శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, బోనకల్ పంచాయతీ కార్యదర్శి డి కిరణ్, ఏఎన్ఎం సరస్వతి, ఉపాధ్యాయులు బాబు, అంగన్వాడీ టీచర్స్ శిరీష, రమాదేవి, నాగమణి ,అంగన్వాడి ఆయాలు, ఆశాలు దుర్గా, లీల, పలువురు గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6, 7న హలో బిసి చలో ఢిల్లీ...



ఖమ్మం బ్యూరో ఆగస్టు 2 ( నిజం చెపుతాం న్యూస్ ) బీసీ బిల్లు కై పార్లమెంటు వద్ద బీసీల భారీ ప్రదర్శన... జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా ఆగస్టు 7న కన్స్టిట్యూషన్ క్లబ్ అఫ్ ఇండియా అఖిలపక్ష సమావేశం.... ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ ఆదేశాల మేరకు....గద్దె వెంకట్రామయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు.. యొక్క కార్యక్రమంలో ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగేశ్వరరావు.. నాళం గోపి.. రమేష్.. గోపి. తదితరులు..... తెలంగాణ... జాతీయ అధ్యక్షులు ఉద్యమ సూర్యుడు టైగర్ ఎంపీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరగబోవు ఈ కార్యక్రమం లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నియోజవర్గ మండల ఖమ్మం డివిజన్లు నుంచి స్థాయిలో అన్ని అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గద్దె వెంకట్రామయ్య ఖమ్మం నగర అధ్యక్షులు

# వరద బాధిత కుటుంబాలకు 3000 రూపాయలను అందజేసిన గుండాల స్థానిక ప్రజాప్రతినిధులు

**- గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**



భద్రాచలం ఆగస్టు 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ పరిధిలోని పాత గుండాల గ్రామంలో వరద బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గుండాల స్థానిక ప్రజాప్రతినిధులు పంచడం జరిగింది. గుండాల గ్రామంలో 113 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవి మాధవరావు అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్ సచివాలయ సెక్రటరీ వెంకటేశ్వరరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్ర,అగ్రికల్చరల్ అసిస్టెంట్ లక్ష్మణ్,వెటర్నరీ అసిస్టెంట్ హాలేష్,సచివాలయ పోలీస్ శాంతి,మరియు సచివాలయ సిబ్బంది,స్థానిక లబ్ధిదారులుఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రోళ్లపాడు రిజర్వాయర్ ను పూర్తి చేసి సాగునీరు అందించాలి



టేకులపల్లి ఆగష్టు 02( నిజం చెబుతాం న్యూస్)రోళ్లపాడు చెరువును రిజర్వా యర్ గా చేసేందుకు శిలాఫలకం వేసి 9 ఏండ్లు దాటిందని దాని పనులను గాలికి వదిలివేశారని ,చెరువు ఎడమ కాల్వలు మర మ్మతులు 2ఏండ్లుగా విస్మరించారని రిజర్వాయర్ను దరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని సిపి ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యద ర్శి భూక్య హర్జ అన్నారు. శుక్రవారం రోళ్లపాడు చెరువును ప్రతినిధి బృందం సందర్శించి ఈ సంద ర్భంగా మాట్లాడారు. నేడు బీఆర్ఎస్ నేడు కాంగ్రెసు పార్టీ లు అధికారంలో ఉండి రోల్లపాడు రిజర్వాయర్ పనులను మూలన పడేశారని ఏజెన్సీ ప్రాంతంలో రైతులను మోసం చేసి మైదాన ప్రాంతానికి నీళ్లు పంపించే చర్యలు ప్రజాద్రోహమని అన్నారు. ఎడమ కాలువలలో 3 సం.లుగా పేరుకు పోయిన పూడికను తీయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు.ఉమ్మడి జిల్లాలో మంత్రులుగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మల్లు బట్టి విక్రమార్కలు రెండు జిల్లాలకు బాధ్యతగా సమదృష్టితో చూసి గోదావరి నీళ్లను సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ఏజెన్సీ మండలాలకు మొట్టమొదటి ప్రాధాన్యతగా సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి భూక్య నర్సింగ్, భాదావత రామా, పూనెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**- గంజాయి రహిత సమాజంలో అందరూ భాగస్వాములు కండి**
**- ఐటీడీఏ పీవో బి రాహుల్**
**- డివైఎఫ్ఐపోస్టర్ ఆవిష్కరణ**




భద్రాచలం ఆగస్టు 2 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలందేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు,నైపుణ్యం అవసరం అని . దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతఅని మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతే అని దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని,విచక్షణను, శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై,నిస్తేజంగా మారుతున్నారనీ గంజాయి డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలనయువశక్తిపెడదారిపడుతున్నదినీఅందుకుయువత వాటికి దూరంగా ఉండాలి అని ఐటీడీఏ పీవో బి రాహుల్ అన్నారు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డి వై ఎఫ్ ఐ భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెంజిల్లాకమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన డ్రగ్స్, గంజాయి రహిత అవగాహన స్టిక్కర్స్.ను ఆయనఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూయువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలి.సకల అనర్థాలకు అరాచకాలకు హత్యలకు ప్రేరణగా నిలిచే గంజాయి డ్రగ్స్ వాడకం వంటి మత్తు వ్యసనాలను దూరం చేయకుండాసమాజంబాగుపడదనీ గంజాయి, డ్రగ్స్ మారుమూల గ్రామాలకు పట్టణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయమని తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్, బడిపిల్లల నుండి వర్సిటీ స్టూడెంట్స్ దాకా రోజు కూలీ నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఈ మత్తు మహమ్మారికి బానిసలౌతున్నారు. గంజాయి కొనడానికి డబ్బుల్విలేదని కన్నవారినే కడతేర్చిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయనీ గంజాయి దొరకడం లేదని,గంజాయికి,డ్రగ్స్ కి బానిసలై మత్తు నుంచి బయటపడలేక ప్రాణాలు తీసుకుంటున్నారనీ మధ్యతరగతి ప్రజానీకమే లక్ష్యంగా పోలీసుల కన్నుగప్పి అంతరపంటగా గంజాయిని సాగుచేయడం దాన్ని యువతరానికి అలవాటు చేసి, ఆతర్వాత మత్తు పదార్థాలకు బానిసలను చేస్తున్నారనీ. పక్కా ప్లాన్ ప్రకారం యువకులకు, చిన్నారులకు ఈ మాదక ద్రవ్యాలను అలవాటు చేస్తున్నారనీ,అక్రమ రవాణా చేస్తున్నారనీ.భ్రమల్లో తేలియాడించి ఊహల పల్లకీలో ఊరేగించి, రంగుల ప్రపంచం చుట్టూ పరిభ్రమించేలా చేయగల శక్తి మాదక ద్రవ్యాలకుందనీ యువత నమ్ముతూన్నారాని ఈ డ్రగ్స్ అలవాటు పడిన వారికి మానవ ప్రపంచంతో సంబంధాలుండవనీ మంచి-చెడు విచక్షణ కనిపించదనీ. స్వప్నలోకాల్లో విహరిస్తూ, మత్తు వదలిన తర్వాత అనేక శారీరక, మానసిక బలహీనతలకు గురై, మళ్ళీ అదే మత్తుకోసం చేయకూడని అకృత్యాలన్నీ చేస్తారనీ ,డ్రగ్స్ మాఫియా వలలో చిక్కి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి, చట్టవిరుద్ధమైన డ్రగ్స్ రవాణాకు పాల్పడతారనీమాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదనీ. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేస్తుంది అని ,యువత సైతం అదేవిధంగా అక్రమ రవాణాను అడ్డుకోవాలనీ ప్రజా-చైతన్య కార్యక్రమాలు చేపట్టాలనీ తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందనీ.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సామాజిక సంఘాల వారు అందరికీ కౌన్సిలింగ్లు నిర్వహించాలనీ.విద్యా సంస్థల్లో అవగాహనా సదస్సులు నిర్వహించాలనీ. విద్యా సంస్థల దగ్గర ఉండే చిన్న చిన్న దుకాణదారులకు సైతం డ్రగ్స్, గంజాయి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బస్తీలల్లో, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి అని మత్తు తో అరాచక శక్తులుగా మారుతున్న ఈ పరిస్థితులు మారాలనీ ,ప్రజల్లో మార్పు రావాలనీ మత్తులో తూలుతున్న యువతను ఆ మత్తు నుండి బయటకు తీసుకురావాలనీ సకల అనర్థాలకు, సమాజంలో చోటుచేసుకుంటున్న అరాచకాలకు, అమానుషత్వ ధోరణులకు "మత్తు" ప్రధాన కారణం అని అనేక సర్వేలు సూచిస్తున్నాయనీ. మానసిక ప్రవర్తనలో విపరీతమైన ధోరణులనుప్రేరేపించి,అరాచకత్వానికి నాంది పలుకుతున్న డ్రగ్స్ ను యువత నుండి దూరం చేయాలనీ ,డ్రగ్స్ లేని సమాజాన్ని రూపొందించడానికి మరింత కృషి చేయాలనీ డ్రగ్స్, గంజాయి నిర్మూలనకై, వివేకవంతమైన సమాజ స్థాపనకు ప్రతీ ఒక్కరూ నడుంబిగించాలనీ ఖండాంతరాలకు విస్తరించిన డ్రగ్స్ దందాను అరికట్టాలనీ ,నగరాలను దాటి, పల్లెల్లోకి ప్రవేశించిన గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని కూకటివ్రేళ్ళతో పెకిలించాలనీ.సమాజంలో ఈ రుగ్మతలను పారద్రోలేందుకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) బాధ్యత తీసుకుని 30000 అవగాహన గోడ స్టిక్కర్స్ ముద్రించి బాధ్యత తీసుకోవటం అభినందనీయం అని . మత్తులేని సమాజాన్ని నిర్మించే ఈకృషిలో డి వై ఎఫ్ ఐ మంచి పాత్ర పోషించాలి అని అందులో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు, హరికృష్ణ, ఎస్ఎఫ్ఐ.జిల్లా ఉపాధ్యక్షులు భూపేందర్.తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే యువతకి రాజకీయ భవిష్యత్తు

**- యువజన కాంగ్రెస్ ఎన్నికలలో యువత భాగస్వామ్యం కావాలి**
**- కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్ష అభ్యర్థి ఆకుల వెంకట్.**



భద్రాచలం ఆగస్టు 2 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణంలో యువతకి రాజకీయ భవిష్యత్తు కల్పించేది ఒక కాంగ్రెస్ పార్టీ అని యువతీ యువకులు మంచి రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి దేశానికి సేవ చేసేందుకు ముందుకు రావాలని కాంగ్రెస్ యువజన విభాగం నాయకుడు ఆకుల వెంకట్ పిలుపునిచ్చారు. ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 5 వరకు జరిగే కాంగ్రెస్ పార్టీ యువజన ఎన్నికలలో భద్రాచలం మండల అధ్యక్షుడిగా ఆకుల వెంకట పోటీ చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం నాడు ఆయన పాత్రికేయులతో ప్రత్యేకంగామాట్లాడారు.మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ యువకులను రాజకీయంగా ప్రోత్సహిస్తుందని వెంకట్ స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మకంగా జరగబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికలలో భద్రాచలం మండల అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీని అభిమానించే యువత ఓటింగ్ లో పాల్గొని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా అనేక రూపాలలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పనిచేసిన అనుభవం ఉందని తనను గెలిపిస్తే భవిష్యత్తులో యువతకి విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకట్రావు ల ఆశీస్సులతో భద్రాచలం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజవర్గ యువజన కాంగ్రెస్ అభ్యర్థి గాడి విజయ్ మండల కార్యదర్శి అభ్యర్థి మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

# అందుగుల గ్రామ అభివృద్ధికి సహకరించండి

**- ఎమ్మెల్యే కసిరెడ్డికి కాంగ్రెస్ నాయకుల వేడుకోలు..**



మాడ్గుల 02 ఆగస్టు ( నిజం చెపుతాం) : అందుగుల గ్రామ బీటీ రోడ్ గుంతల మయం అయిన కారణంగా మరమతులకు నిధులు విడుదల చేయవలసిందిగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అందుగుల వాగు పై వంతన నిర్మాణానికి ప్రపోజల్ పెట్టిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలుపుతు త్వరగా నిధులు విడుదల చేయించాలని శుక్రవారం ఫ్యాక్స్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా మాజి ప్రదాన కార్యదర్శి కొప్పుల శేఖర్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల నాయకులు మాజీ ఎంపీటీసీ కిషన్ రెడ్డి,సూదిని శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, డీసీసీ వైస్ ప్రసిడెంట్ వెంకటేశ్వర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్, ఓమ్ ప్రకాష్ రెడ్డి,లక్య నాయక్, సత్తయ్య గౌడ్,అశోక్,శేఖర్ గౌడ్,యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న మాడ్గుల మండల పంచాయతీ కార్యదర్శులకు సన్మానం

మాడ్గుల ఆగస్టు 02(నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలలో గత పది సంవత్సరాల నుండి విధులు నిర్వహించిన 14 మంది పంచాయతీ కార్యదర్శులతో పాటు సూపరిండెంట్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ సమావేశ హాలులో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి,మండల అభివృద్ధి అధికారి పద్మావతి, ఎంపిఓ వేజన్న,పంచాయతీ కార్యదర్శి మహేష్, రామ్మోహన్ రెడ్డి, బదిలీపై వెళ్తున్న కార్యదర్శులు,నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ వేడుకలు

మహేశ్వరం, ఆగస్టు 2 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా నిన్న సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిల్లా రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును హర్షిస్తూ శుక్రవారం కల్వకోలు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పా లాభిషేకం చేసి భారీగా బాణసంచాలను కాల్చి సీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా ఏ బి సి డి వర్గీకరణ పోరాటంలో సుదీర్ఘ కాలంగా ఎన్నో మిలిటెంట్ పోరాటాలు చేసి జైల్ జీవితం గడిపిన ఉద్యమ నాయకులకు త్యాగాలను గుర్తిస్తూ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు నిరంతరం పోరాటంలో భాగస్వాములైన త్యాగధనులకు జాతి భవిష్యత్తు కోసం పోరాటం చేసి ఉద్యమ వీరులకు విజయాన్ని అంకితం చేయడం జరిగిందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండనీ లక్ష్మణ్ మాదిగ, గోవర్ధన్ మాదిగ, శంకరయ్య, మహేందర్ మాదిగ, అశోక్ మాదిగ, శేఖర్ మాదిగ, రాజు, చంద్రయ్య, బబ్బులు, కొండని శీను, కొండని శేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై రైతుల హర్షం



చేవెళ్ల, ఆగస్టు 02 (నిజం న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకానికి సంబంధించి చేవెళ్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కుమ్మెర, బస్తేపూర్, ఆలూర్ మరియు చేవెళ్ల గ్రామాలలోని రుణమాఫీకి సంబంధించిన రైతులతో సమావేశమై చర్చించారు. రుణమాఫీ పొందిన రైతులు తిరిగి కొత్త రుణాలు తీసుకోవచ్చునని తెలిపారు. ఎవరికైనా రైతులకు రుణమాఫీకి సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, వ్యవసాయ అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చునని సూచించారు. అదేవిధంగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని రైతులు ఆగస్టు 5 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలూర్ బ్యాంకును సందర్శించి, రుణమాఫీ అయిన రైతుల రుణాలను రెన్యూవల్ గురించి బ్యాంకు మేనేజర్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి తులసి, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ, రమేష్, వరుణ్ మరియు బస్తేపూర్ రైతులు బేగరి నర్సిములు, వడ్డే వెంకటయ్య, వడ్డే రామచంద్రయ్య, వడ్డే నారాయణ, మాదిగ పద్మ, కుమ్మెర గ్రామ రైతు వీరేషం, ఇబ్రహీంపల్లి గ్రామ రైతులు పైండ్ల మల్లారెడ్డి, చేవెళ్ల గ్రామ రైతులు మల్గారి లక్ష్మారెడ్డి, అల్లాడ బోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అతిలోడు వాహనాలపై కఠిన చర్యలు ఉంటాయి

**- ప్రభుత్వ నిబంధనలను టిప్పర్ యాజమాన్యాలు కచ్చితంగా పాటించాలి**
**- స్కూల్ బస్ యజమానికి హెచ్చరిక**
**- ఎం.వి.ఐ ఆర్.విజయరావు.**



పటాన్ చెరు ఆగస్టు 2(నిజం చెపుతాం) క్రషర్లలో నడిపే టిప్పర ల వాహనదారులు లోడు తరలించే నిబంధను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడపాలని ఎంవిఐ ఆర్ విజయ రావు శుక్రవారం ఆయన మాట్లాడుతూ టిప్పర్ వాహనదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని అన్నారు. జిన్నారం పరిధి వద్ద క్రషర్లలో నడుపుతున్న వాహన డ్రైవర్లను, వాహన యజమానులను పిలిపించి నిబంధనల గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు వాహనాలలో ఓవర్ లోడ్ రవాణా చేయడం వల్లా ప్రభుత్వా నికి నష్టం వాటిల్లడమే కాకుండా స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయి అని ఆయన అన్నారు తమ సంస్థల్లో నడిపే టిప్పర్ లా అధికలోడు వ్యవహారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.



**స్కూల్ బస్ యజమానికి హెచ్చరిక ...**
**పటాన్ చెరు నియోజకవర్గంలోని ఫిట్ నెస్ లేని 110 బస్సులపై కేసులు**

ఫిట్నెస్ లేని వాహనాలపై చర్యలు తీసుకోవడం లో భాగంగా జిల్లాలో ఆర్టీఏ అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు. ఆర్ విజయరావు ఆధ్వర్యంలో చేపట్టిన వాహన తనిఖీలలో ఫిట్నెస్ లేని 110 బస్సులపై ఇప్పటివరకూ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా బస్సులను ఇప్పటివరకు సీజ్ చేశారు'వివిధ విద్యా సంస్థలు విద్యార్థుల కోసం నడిపే స్కూల్ బస్సుల కండిషన్ పై దృష్టిసారించిన అధికారులు అన్ని బస్సులకు ఫిట్నెస్ చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికీ ఫిట్నెస్ లేని వాహనాలు నడిపిస్తున్నారని కంప్లైంట్ వచ్చింది. ఫిట్నెస్ లేకుండా బస్సులు రోడ్డెక్కితే వాటిని సీజ్ చేయడంతోపాటు యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ప్రజలకు మెరుగైన విద్యుత్ ను అందిస్తాం

**- డి ఈ రాజారాం రెడ్డి.**

మహేశ్వరం, ఆగస్టు 2 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని కందుకూరు డివిజన్ డి ఈ రాజారాం రెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల పరిధిలోని మ్యాక్ ప్రాజెక్టులో కరెంటు సమస్యలపై ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మ్యాక్ ప్రాజెక్టులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్తును అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సమస్యల పట్ల ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ ను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం విద్యుత్ ఏ ఈ చక్రపాణి, లైన్ ఇన్స్పెక్టర్ కుమార్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండ

**- మాలల న్యాయ పోరాటానికిసిద్ధం కావాలి జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్**



భద్రాచలం ఆగస్టు 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణంలో శుక్రవారం ఉదయం11గంటలకు భగవాన్ దాస్ కాలనీ నందు మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా మాలల ఆత్మగౌరాన్ని కించపరిచే విధంగా కృష్ణ మాదిగ కాలం చెల్లిన వర్గీకరణ కోసం అగ్రకులాల కాళ్లు పట్టుకొని ఏడిసి సాధించటం అనేది అవివేకం గతంలో ఇదే వర్గీకరణ సుప్రీంకోర్టు కొట్టేయడం జరిగింది. మళ్లీ ఇప్పుడు ఇదే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ ను చేసుకోవచ్చు రాష్ట్రాలకి అనుమతి ఇవ్వడం జరిగింది బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ సుప్రీంకోర్టు జడ్జి ఒత్తిడి చేయడం వల్లే సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇవ్వటం జరిగింది భారత రాజ్యాంగాన్ని తీసేయాలని ఒక ప్రయత్నంలో భాగమే ఈ వర్గీకరణ కేవలం దళితులను ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాడుకుంటున్నారని ఈ వర్గీకరణ చిచ్చు అప్పుడు ఉమ్మడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీనికి కారణమని మాలలపై కక్ష సాధింపు చర్యలుగా చంద్రబాబు నాయుడు చేస్తున్నాడని ఎన్ని కుట్రలు జరిపిన వర్గీకరణ అడ్డుకుంటామని ఈ సందర్భంగా దాసరి శేఖర్ అన్నారు.

# గుర్తుతెలియని మహిళ మృతి




మహేశ్వరం, ఆగస్టు 2 నిజం, న్యూస్ ప్రతినిధి: గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. మహేశ్వరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం మండల పరిధిలోని రాచులూరు గేటు పరిధిలో ఒక మహిళ తీవ్ర రక్తస్రావాలతో పడి మృతి చెందిందని సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర రక్తస్రావమై మహిళా మృతి చెందిందని అనుమానిస్తున్నారు. భారీ వాహనం ఢీకొనడంతో చనిపోయిందని ఆనవాళ్లు ఉన్నాయని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహేశ్వరం పోలీసులు తెలిపారు.

# సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**- దేశ ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు...**



గండిపేట్, ఆగస్టు 2 (నిజం చెపుతాం): ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని గోల్కొండ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు, ఎస్సీ మోర్చా కార్వాన్ ఇన్చార్జి పూర్ణచందర్ రావు, బిజెపి కార్వాన్ నియోజకవర్గం కన్వీనర్ ఆకుల గోవర్ధన్, ఎమ్మార్పీఎస్ నాయకులు మీరియాల నవీన్ కుమార్, భోగి నాగేందర్, బిజెపి నాయకులు జేన్న సుధాకర్ లు అన్నారు. గురువారం రాత్రి లంగర్ హౌస్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు న్యాయమైన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో అమరులైన, అమరవీరుల త్యాగాలు వేల కట్టలేని అని కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పును మాదిగ, మాదిగ ఉపకులాల విజయంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుప్రీం తీర్పును అనుసరించి వర్గీకరణ ఫలాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ సాక్షిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భోగి వినోద్ కుమార్, పి వినోద్, భోగి మహేష్, శ్రీకాంత్ రావు మాతంగి రమేష్, బాలక్ దాస్, పరమేష్, వినాయక శీను తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్న జనాలు

**- ఫిర్యాదు చేసిన పట్టించుకోని సంబంధిత అధికారులు...**
**- ఇదిగో అదిగో అంటున్నారు తప్ప చర్యలు మాత్రం శూన్యం...**



గండిపేట్, ఆగస్టు 2 (నిజం చెపుతాం): గత కొన్ని రోజులుగా వీధిలైట్లు వెలగక స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని లంగర్ హౌస్ డివిజన్ బాపుగాట్ గాంధీ నగర్ లో గత కొన్ని రోజులుగా వీధిలైట్లు వెలగకపోవడంతో స్థానిక ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే జిహెచ్ఎంసి అధికారులతో పాటు సంబంధిత వీధిలైట్లు విభాగం చూసే అధికారులకు కూడా ఫోన్లో ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడంలేదని స్థానికులు తీవ్రంగా ధ్వజమెత్తుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం జలమండలి సిబ్బంది కాలనీలో పైప్ లైన్ కోసం తవ్వారు. దీంతో చీకట్లు రోడ్డుపై ఏమి కనిపించక స్థానిక ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కాలనీలో పార్కింగ్ చేసిన వాహనాన్ని గుర్తుతెలియని వాహనం వచ్చి చిమ్మని చీకట్లో ఢీకొనడంతో వాహనం డ్యామేజ్ అయిందని బాధితులు పేర్కొన్నారు. ఇదిగో అదిగో అంటున్నారే తప్ప చర్యలు మాత్రం శూన్యమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వీధిలైట్ల మరమ్మతు పనులను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.